స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎస్. నరోత్తమరెడ్డి ఎం.పి

సంపుటి 15 * సంచిక 316 * హైద్రాబాద్ 8-12-62 శనివారం * 4 పేజీలు 7 నయాపైసలు

లండన్‌లో మంచు తుఫాను

సోమవారం నుండి మొత్తం 106 గురి మృతి

లండన్, డిసెం 7

గత సోమవారం నుండి లండన్ నగరంమీద దట్టమయిన పొగమంచు పేరుకొని రాకపోకలకు యితర పౌర కార్యకలాపాలకు తీవ్ర ఆటంకముగా పరిణమించింది. ఇట్టిపొగమంచు తుఫాను గత ఐదేళ్లుగా ఎన్నడూ లేదట. ఈమంచు తుఫానువల్ల ఇప్పటికి లండన్‌లో 106 గురు మరణించారని తెలుస్తున్నది.

నేడు మాత్రం కొద్దిగా సూర్యరశ్మి కనిపించింది.

ఆటపాటలు

రోమలగూడ, హైదరాబాద్-29.

పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయాలు, క్రీడాసంస్థలు తప్పక తెప్పించుకొనవలసిన క్రీడామాసపత్రిక పాలుచందా రి రూపాయలు. గేమ్స్ ఫండ్‌నుండి లిటరరీ అసోసియేషన్ ఫండ్‌నుంచిశాని కట్టవచ్చును.

మా క్రీడా గ్రంథాలు

శ్రీ శంకరీయం (ఆటల చట్టాలు) రు. 2/-; సూర్యనమస్కారములు యోగాసనములు రు. 1/- గేమ్స్ ఫండ్, లిటరరీ ఫండ్‌నుండి తెప్పించుకొనవచ్చును.

అన్ని ప్రాంతాలలోనూ ఏజెంట్లు కావలెను

నేఫా, లడాక్‌లలో ఏచర్యలు తీసుకోవాలనే కేంద్రం చర్చలు



ప్రధాని శ్రీ నెహ్రూ రక్షణమంత్రి శ్రీ చ్యవన్‌తోపాటు తేజ్‌పూర్ వెళ్ళినప్పుడు అక్కడి మిలటరీ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సైనికుల్ని పరామర్శించారు. ప్రధానికి ఎడమన ఉన్నవారు నేఫా కోర్ కమాండర్ లెఫ్టినెంటు జనరల్ మానిక్ షా.

ఇవి చైనాతో రాజీ ప్రతిపాదనలు కావని స్పష్టీకరణ

క్షామ ప్రాంతమని చెప్పదగిన ప్రాంతంలేదు

అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైద్రాబాదు, డిసెం 7

రాష్ట్రంలో యే ప్రాంతంగాని క్షామ ప్రాంతంగా గట్టిగా ప్రకటించబడలేదని క్షామ లక్షణాలు ఉన్నప్రాంతంగా దేనినీ తెలిపే అవకాశం లేదనీ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియ చేశారు.

మిగిలిన కాలాలన్నింటా కాగుండి ఏదో ఒక సమయంలో వర్షభావానికి గాని అధికవర్షాలకుగాని గురై పంటలు చెడిపోయే ప్రాంతాల్ని క్షామ ప్రాంతాలుగా భావించేవీలుఉండదని ఆయన అన్నారు. నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కొండయ్య అడిగిన ప్రశ్నకు రివెన్యూ మంత్రి స్థానే ఆయన జవాబు చెబుతూ క్షామ ప్రాంతాలుగా గుర్తించడానికిగల పరిస్థితులనువివరిస్తూ అతివృష్టిఅనావృష్టి అసంపూర్తి వర్షాల వల్లనే కాటక పరిస్థితు లేర్పడతాయన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

మొత్తం మీద రాష్ట్రంలో వివిధ కాటక ప్రాంతాలందు మూడేళ్ళలో వ్యయపరచడానికిసహాయంగాకిట్టుకు పైగా రాష్ట్రం మంజూరు చేసిన విషయం ఆయన ప్రస్తావించారు.

ఒంగోలు తాలూకాలో భూకంపాల ప్రసక్తి

గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకాలో తరచు భూమి కంపించడానికి గల కారణాలను గురించి ప్రభుత్వం దర్యాప్తు చేయించిందని ఆర్థిక మంత్రి శ్రీ గురుస్వామిరెడ్డికి తెలిపారు ఈ భూమి కంపాలు ఆయా ప్రాంతాలలోని భూమి స్థితిగతులనుబట్టి అప్పుడప్పుడు తటస్థిస్తున్నట్లు భావించబడుచున్నట్లు ఆయన చెప్పారు.

అగ్ని ప్రమాదాల వివరాలు

గతవేసవి కాలంలో 1962 మార్చి-మేనెలల మధ్య 11,681 యిండ్లుఅగ్ని ప్రమాదాలకు గురిఅయినవని దీనివల్ల రూ. 40,27,625లు నష్టం వాటిల్లినట్లు రాష్ట్రంలోని 14 జిల్లాలనుంచి అందిన సమాచారంలో తెలుపబడినదని ఆర్థిక మంత్రి శ్రీ రామమల్లు అడిగినప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ అగ్నిప్రమాదాల బాధితులకు సహాయం చేయుటకయి వస్తువగదు రూపాలలో రూ. 9,20,369లు వెచ్చించబడ్డాయని యీ ప్రమాదాలవల్ల 22 మందిమృతి చెందారని ఆయన వివరించారు.

శాయగూడెం రూరల్ బ్యాంకు వ్యవహారం

నల్లగొండజిల్లా శాయగూడెంలోని రూరల్ బ్యాంకు నిర్వహణ వ్యవహారాలు విచారించబడుచున్నాయని బ్యాంకు అధ్యక్షుడు,కార్యదర్శిఅకౌంటెంటువల్ల బ్యాంకులో దారుణమయిన అవకతవకలు జరిగాయని రాష్ట్ర మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి శ్రీమతి కమలాదేవి తదితర సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ బ్యాంకు పరిపాలన నిమిత్త వంతోధించబడుచున్నదని యీ పరిస్థితిలో బ్యాంకునిధుల దుర్వినియోగంగురించి, దీనికి బాధ్యులెవరన్న విషయము గురించి చెప్పటం కష్టమని ఆయన అన్నారు.

బ్యాంకు వగదు నిల్వ గతమార్చి 19 నాటికి రూ.12,928-8శ నయాపైసలు వున్నవని అయితే యీ మొత్తము భువనగిరి సెంట్రల్ బ్యాంకులో డిపాజిట్ చేయలేదని సొసైటి లెక్కలు సరిగా వుంచలేదని ఖర్చుకు సంబంధించిన అనేక మొత్తాలు తర్వాత బ్యాంకు అధ్యక్షునిచే ఖర్చు వ్రాయబడ్డాయని ఖర్చుపద్దులు వ్రాసినతర్వాత బ్యాంకు నిల్వమొత్తము గత ఏప్రిల్ 19నాటికి రూ1662-80నయాపైసలకు తగ్గిందని ఆర్థికమంత్రి తమ జవాబులో పేర్కొన్నారు. సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్ యీ సందర్భములో తీసుకొన్న చర్యలు వివరిస్తూ బ్యాంకు నిర్వహణపై వచ్చిన నివేదిక పరిశీలన దశలో వున్నదని బ్యాంకు పాలక వర్గము వేతనముపై పని చేస్తున్న కార్యదర్శి అకౌంటెంటును పరుసగా గత ఫిబ్రవరి 8న, మార్చి27న ఉద్యోగాల నుంచి తొలగించిందని యీచర్య తీసుకొన్నది బ్యాంకు అధ్యక్షులు కాదని ఆయన చెప్పారు.

(చివరపేజీ చూడుడు)

నిజాంసుగర్ ఫ్యాక్టరీ కార్మికులనుండి 3 లక్షల 67 వేల నిధి

బోధన్, డిసెం 7

నిజాంసుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, అధికారులు ఈ సాయంత్రము ఒక బహిరంగ సభలో జాతీయ రక్షణ నిధికయి తమ ఒక నెల వేతనాల మేరకు 3న్నర లక్షలరూకలు చెక్కు. ఒక రోజు వేతనాలమేరకు 17న్నర వేలకు మరో చెక్కు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి సమర్పించారు.

బోధన్‌లోని చెరకు ఉత్పత్తిదారుల సంఘము కూడా త్వరలో 4 లక్షలు సమర్పిస్తామని వాగ్దానముచేసి ఆ మేరకు తమ తీర్మానము ప్రతిని ముఖ్యమంత్రికి అందజేసింది.

ముఖ్యమంత్రి లక్షాధికారి విరాళము కన్న కార్మికులు వేదలు యిస్తున్న యీ విరాళాలే విలువయిన వన్నారు. కార్మికులు చూపుతున్న దేశభక్తి హాయన ప్రశంసించారు.

కమ్యూనిస్టుపార్టీ నుండి శ్రీరాంగిరి సర్పంచు రాజీనామా

మరి 9 మందితో సహా

హైద్రాబాదు, డిసెం 7

వరంగల్ జిల్లా మహబూబాబాదు తాలూకాలోని శ్రీ రాంగిరి గ్రామ పంచాయతి సర్పంచు నుండి అందిన సమాచారం ప్రకారము తాను మరి 9మంది కమ్యూనిస్టుపార్టీనుండి రాజీనామా చేసినట్లు తెలుపబడింది. ఈ రాజీనామాలిచ్చిన పదిమంది 16 సంవత్సరాల నుండి కమ్యూనిస్టుపార్టీసభ్యులుగా వుంటున్నారు. ఇప్పటివరకూ వారు ప్రజలకేమీ మేలు చేయలేకపోయారట. ప్రస్తుతము కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానానికి నిందనగా వారు రాజీనామా ఇచ్చి కాంగ్రెసులో చేరదలిచారు. రాజీనామా లిచ్చిన వారు:

పేరబ్బుల్లా (సర్పంచు), ఎస్. వెంకట్రామయ్య, రామగిరి వెంకటయ్య, ఆర్. రామస్వామి, పి. హారయ్యాచారి, వెంకటయ్యాచారి, యెల్లపాయిలు, యెల్లచ్చయ్య, పోరండ్ల సీతారాములు, జి.చినసీతారాములు.

సెప్టెంబరు 8 నాటి స్థానాలకు వెళ్లిపోవాలన్న షరతులో మార్పులేదు

న్యూఢిల్లీ, డిసెం 7

భారతీయ సైన్యం నేఫానుంచి లడాక్‌లో చాలా భాగాల నుంచి చైనీయులను తరిమి వేస్తుందని ప్రధాని భావించిన ప్రకటనపై నేడు లోకసభలో పలుప్రశ్నలు రాగా శ్రీ నెహ్రూ తాను చేసిన ప్రకటన మధ్యాంతర దశకు చెందినదేననీ తాను చైనాతో ఎట్టిరాజీ ప్రతిపాదనలకూ దిగడంలేదనీ తెలియ జేశారు.

చైనా సైన్యాలు ఎక్కడ వుంటాయి, చౌకీలు ఏర్పాటు చేయాలా, లేదా, పౌర పరిపాలనలేక పోలీసు పరిపాలన ఏర్పాటు చేయాలా అనే విషయాలు యింకా వివాదాస్పదంగావున్నాయనీ తాను యీ సందర్భంలో చేసిన ప్రకటనలన్నీ యీ మధ్యాంతర దశకు సంబంధించినవేననీ అంతిమంగా ఏర్పడే పరిస్థితికి సంబంధించినవి కావనీ ఆయన అన్నారు.

నేడు భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఇండియాకు సంబంధించినంతవరకూ చైనాతో ఎట్టిరాజీ ప్రతిపాదనగాని లేదనీ సెప్టెంబరు 8 నాటి స్థానాలకు చైనా సేనలు వెళ్ళిపోవాలన్నదొక్కటే ప్రతిపాదనఅనీ స్పష్టం చేశారు. వివిధ పత్రికల్లో ఏవో రాజీ ప్రతిపాదనలు నడుస్తున్నట్లువచ్చినవార్తల్ని ఖండిస్తూ ఆయన నేరుగాగాని పరోక్షంగాగాని చైనాతో ఎట్టి రాజీ ప్రతిపాదనలూ జరపడం లేదన్నాడు.

చైనా ఉపసంహరణ, గస్తీ కేంద్రాలు, పౌరపాలనలఏర్పాట్లపై చైనాతో ఏవో సంప్రదింపులు జరుగుతున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో భావించిన ప్రవచనంవల్ల భావించాల్సివస్తున్నదని విలేకరులు గ్రుచ్చి గ్రుచ్చి ప్రశ్నించగా విదేశాంగ శాఖ ప్రతినిధి పైస్పష్టీకరణ భావించారు. నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి పత్రికల ఎం.పిలు కూడా ఇదేప్రశ్న చేయగా శ్రీ నెహ్రూ కూడా ఎట్టిరాజీ ప్రతిపాదనలూ ఆలోచనలోలేనేలేవని స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది. చైనాతో సంప్రదింపులు జరుపుతుంటే ఏమీ సంప్రదింపులు సాగించాల్సింది తాము అనుకొన్న విధానాల్ని మాత్రమే తనప్రసంగంలో పేర్కొన్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారట.

పౌర పాలన ఏర్పాటును గురించి నేడు విదేశాంగశాఖ ప్రతినిధి విలేకరులకు తెలుపుతూ యుద్ధసమయములో నేఫాలోని ఒక్క కేమాంగ్ ప్రాంతంలోనే పౌరపాలన ఉపసంహరింపబడిందనీ మిగిలిన నియాంగ్, లోహిత్, సుబన్సిరి డివిజన్లలో యథాతథంగానే ఉన్నదనీ తెలిపారు. చైనా ఆక్రమిత ప్రాంతాల నుండి పౌరాధికారుల్ని ఉపసంహరించాల్సి వచ్చింది, వారు ఇంకా తిరిగి వెళ్ళలేదు. చైనా ఆక్రమణ భీతితో ఉపసంహరింపబడిన కొన్ని చోట్ల తిరిగి పౌరాధికారులు వెళ్ళి పనిచేస్తున్నారు అని విదేశాంగ శాఖ అధికారి తెలిపారు.

అలీసబ్రి బొంబాయికి రాక

ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వర్గ నాయకుడుగా కొలంబోకు వెళ్ళే ప్రధాని అలీసబ్రి రేపు బొంబాయికి ఉదయము 9గంటేరుకొని సాయంత్రము వరకూ ఉంటారని యిక్కడ తెలిసింది. అయితే ఢిల్లీ నుండి అధికారులుగాని మంత్రులుగాని ఎవరూ బొంబాయి వెళ్ళి ఆయనను కలవడము లేదని కూడా విదేశాంగశాఖ అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. కొలంబోనుమా వేళావంతరము అవసరమనుకుంటే ఢిల్లీకి, పెకింగుకు వెళ్ళి తర్చలు జరుపడానికి జనరల్ అలీ పత్రికి అధికారమిచ్చినట్లు రెయిటర్ పత్రికలద్వారా తెలుస్తున్నది కూడా. నేడు యు. ఏ. ఆర్. రాయబారి, ఇథోపియన్ రాయబారి విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎం.జె. దేశాయిని కలిశారు.

విడుదలైన భారత సైనికులు

లోండిలాముండి జేజ్‌పూర్‌కు తేబడిన 64 గురు భారత సైనికుల్లో 88 మంది నేడు ఢిల్లీకి చేరారు. మరోసైనికునిస్థితి చైనీయులు విడుదలచేసేటప్పుడే తీవ్రంగా ఉండగా ఆతనున్న యిక్కడి ఆసుపత్రిలో చనిపోయాడు.

నేఫాలోని కేమాంగ్ డివిజన్‌నుండి యిప్పటికి తేజ్‌పూర్‌కు 8565 మంది భారత సైనికులు చేరారు.

కొలంబోకు మన అధికారుల ప్రయాణం

భారత విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.కె. నెహ్రూ, విదేశాంగశాఖ చారిత్రక విభాగము డైరెక్టర్ డా: సర్వేపల్లి గోపాల్‌లు యీ వారాంతంలో-రేపో ఎల్లుండో-కొలంబోకు వెళ్ళనున్నట్లు కూడా నేడిక్కడ తెలియ వచ్చింది.

మిగ్ విమానఉత్పత్తికి రెండు ఫ్యాక్టరీలు

ఒరిస్సా - మహారాష్ట్రలలో నెలకొల్పబడుతాయని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 7

భారత దేశంలో మిగ్ విమానాలఉత్పత్తికై మహారాష్ట్రలో ఒక యూనిటును, ఒరిస్సాలో రెండవ యూనిటును ప్రభుత్వము ఏర్పరచ ఉద్దేశిస్తున్నదని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోకసభలో తెలిపారు.

జి. హెచ్. దేశ్‌పాండేవేసిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ఒక యూనిటులో విమానాల ఫ్రేములు దాని అనుబంధభాగాలు రెండవ యూనిటులో విమానాల యంత్రాలు ఉత్పత్తిచేయబడుతాయని శ్రీ రఘురామయ్య సూచించారు.ఈ యూనిట్లస్థాపనకై స్థల పరిశీలన జరిగిందని మహారాష్ట్ర, ఒరిస్సా ప్రభుత్వాలతో ఈ అంశము చర్చలో ఉన్నదని గూడా చెప్పారు వీరు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ మన దేశములో తొలి మిగ్ విమానం ఎప్పుడు తయారయ్యేది ఇప్పుడే చెప్పలేమన్నారు.

హెచ్. వి. కామత్ (పి ఎస్.పి.) వేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ సోవియట్ ప్రభుత్వ సహకారముతో భారతదేశములో మిగ్ విమానాలుఉత్పత్తి చేయబడుతాయని సోవియట్ ప్రభుత్వము ఇచ్చే సాంకేతిక తదితర సహకార వివరాలు ఇప్పుడే వెల్లడి చేయడము సాధ్యమయ్యేదని కాదని శ్రీ రఘురామయ్య తెలిపారు.

యునైటెడ్ స్టేట్సు భారతదేశానికి చేస్తున్న సైనిక సహాయముపైటాస్ మరియు మాస్కో రేడియో సాగించిన వ్యతిరేకప్రచారం దృష్ట్యా భారతదేశంలో మిగ్ విమానాల ఉత్పత్తికై ఫ్యాక్టరీం స్థాపనపై ఏమైనా ప్రభావము పడగలదా? అని హెంబారుహా ప్రశ్నించగా ప్రధాని నెహ్రూ లేదని సమాధాన మిచ్చారు.

బొంబాయి-కలకత్తాలలోని చైనా కాన్సులేట్లు

న్యూఢిల్లీ, డిసెం 7

భారత ప్రభుత్వం లాసాపాంఘేలలోని తన కాన్సులేట్ మూసివేస్తున్నట్లే బొంబాయి, కలకత్తాలలోని చైనా కాన్సులేట్ జనరల్‌ల మూసివేతను భారత ప్రభుత్వం కోరింది.

ఈ సందర్భంగా విదేశ వ్యవహారాల మంత్రాంగంఇక్కడి చైనా దౌత్యకార్యాలయానికిలేఖనుఅందజేసింది

చైనాపై గట్టిదెబ్బ తీయడానికి సిద్ధమే

యుద్ధమైనా-శాంతిఅయినా ప్రస్తుత కృషి కొనసాగాల్సిందేనని ప్రధాని నెహ్రూ

తేజ్‌పూర్, డిసెం 7

మన రక్షణ శక్తిని పటిష్టం చేసుకుంటున్నామనీ చైనీయులు తిరిగి మనపై దాడిని ప్రారంభిస్తే వారిపై గట్టిదెబ్బ తీయగలమనీ ప్రధాని నెహ్రూ ప్రజలకు హామీ ఇచ్చారు.

నిన్న ఇక్కడ పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ యునైటెడ్ స్టేట్సు బ్రిటన్ తదితర మిత్రదేశాలనుండి అందినసహాయంతో భారతసైన్యానికిబాగా బలపరుచుకున్నామని ఇప్పుడు ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనగలమని శ్రీ నెహ్రూ అన్నారు.

యుద్ధమైనా శాంతిఅయినా మన సైన్యాన్ని దేశాన్ని బలపరుచుకోవడము ప్రస్తుతస్థాయిలో పాగిపోవలసిందే వచ్చారు ప్రధాని.

నేఫా లడాక్‌లలో చైనీయులు ఏ మేరకు ఉపసంహరింపబడింది తెలియదని కొందరు ఉపసంహరింపబడితే ఉపసంహరింపబడవచ్చని ప్రధాని మనం ఎట్టి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని కోరారువీరు. తిరిగి చైనా మనపై దాడిచేస్తుందో తాము చెప్పజాలమని ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.

లడాక్ నేఫాలలో మనకు కలిగిన అవమానాల ప్రస్తావిస్తూ వాని వల్ల పూర్తి దేశం జాగరితమైందని ప్రజలు ఐక్యమైనారని పూర్తి శక్తితో ఇప్పుడు మన జాతి దేశరక్షణకు సంసిద్ధమై ఉందని చెప్పారు ప్రధాని. ఉత్పత్తినిఅన్నిరంగాల పెంచాలని జాతీయ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని కార్మికులకు రైతులకు సలహాఇచ్చారు.

అస్సాం నేఫాలలోని కొండప్రాంతాల ప్రజలు సైన్యంలోచేరి శత్రువులకు తమ ప్రతాపాన్ని చవిచూపాలని విద్యార్థులు ప్రాంతీయసైన్యం అస్సాం రైఫిల్స్ హోం గార్డులు మున్నగు సర్వీసులలోచేరాలని ప్రధాని కోరారు. యువజన సంస్థలు తేజ్‌పూర్‌లోను ఇతర ప్రదేశాలలోను బలవంతుడైన శత్రువు మనద్వారం వద్ద వేచిఉన్నాడని ప్రజలు అంతరంగిక బలహీనతలకు తావుఇవ్వక ఐక్యముగా శత్రువును ఎదుర్కొవాలని శ్రీ నెహ్రూ సూచించారు.

తొలుత రక్షణమంత్రి చ్యవన్ ప్రసంగించారు. అస్సాం నేఫాల భారత సైనికులు రక్షించగలరని ఇవి ఉత్తర సరిహద్దుల్లో మనదేశానికి ద్వారాలవంటివని తెలిపారు.

హిందూస్థాన్ మోటార్స్, టెల్కోలకు 14కోట్ల అమెరికన్ ఋణం

ఇండియా-పాకిస్థాన్ల విభేద పరిష్కారానికి అమెరికా ఒత్తిడి ఏమీ లేదని గాల్‌బ్రైత్

న్యూఢిల్లీ, డిసెం 7

లారీల ఉత్పత్తి పరిశ్రమలను విస్తరించేందుకుగాను 14 కోట్ల విలువ మేరకు కొత్తగా రెండు అమెరికా ఋణాలు రెండు భారతసంస్థలకు లభిస్తున్నట్లు అమెరికారాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రైత్ నేడు ప్రకటించాడు.

కలకత్తా సమీపానగల హిందుస్థాన్ మోటర్స్ లిమిటెడ్‌కు 7.5 కోట్లు, జంషెడ్‌పూర్‌లోని టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్స్ కంపెనీ (టెల్కో)కు 6.5 కోట్లు అమెరికా ఋణాలు నేడు ప్రకటించబడ్డాయి. ఈ సంస్థల ద్వారా వీటా 75.0 శకటాల అవసరం ఉత్పత్తి కొరకు యీ ఋణాలు ఉద్దేశించబడ్డాయి. విస్తరణ కృషిద్వారా శకటాల ఉత్పత్తిలో 90శాతం దేశీయ పరికరాలే వాడే అవకాశం గూడా ఉద్దేశించబడింది.

ఈఋణాన్ని భారతప్రభుత్వం 40 సంవత్సరాల్లో తీర్చాలి, మొదటి పది సంవత్సరాలు దాకా ఏమీ కట్టనక్కరలేదు.

అమెరికాఒత్తిడి ఏమీలేదు,

నేడు గాల్‌బ్రైత్ విలేకరులతో మాట్లాడుతూ ఇండియాపాకిస్థాన్ల మధ్యనివాదాలపరిష్కారానికై అమెరికా ప్రభుత్వం ఇండియాపైగాని పాకిస్థాన్‌పైగాని ఏమీఒత్తిడి తేవడం లేదని తనిఖీదాక పరిష్కారం ఇండియాకు సమస్యగాని అమెరికాకేమీ సమస్యకాదని తెలిపాడు.

గాల్‌బ్రైత్ సోమవారంనాడు అయుబుతోరి తనప్రభుత్వంతో సమాలోచనలకుగాను వాషింగ్‌టన్ వెళ్తున్నాడు.

పాకిస్థాన్‌లోని అమెరికా రాయబారి మెక్నాటీకూడా వాషింగ్‌టన్‌కు పిలిపించబడ్డాడని తేలాడు రావల్పిండి వెళ్లి ఆయూబ్‌తో మాట్లాడి సోమవారం వెళ్తాడనితెలిపిది.

ఇండియా- పాకిస్థాన్‌లమధ్య పరిష్కారం కుదరడం మంచిదని భావించడమే అమెరికా విధానమని పేర్కొంటూ గ్రాల్‌బ్రైత్ చైనాతో యుద్ధంవిషయంలో కూడా ఇండియా అడిగిన మేరకు సాయం చెయ్యడమే తప్ప ఇండియాకు సలహాలిచ్చేవని అమెరికా పెట్టుకోలేదన్నాడు.

సరిహద్దుల్లో ఇటీవలితన పర్యటన పైమాట్లాడుతూ భారత సైనికుల శిక్షణ సామర్థ్యాలను ధైర్యాన్ని ప్రశంసించి గాల్‌బ్రైత్ ఇంకా భారత సైనికులకు చాలా పరికరాలు అయుధాలు కావల్సి ఉందన్నాడు. అమెరికాకుండి వచ్చే కాస్త అయుధాలు వారాల్లో చేయబడ్డాయనీ త్వరలోనే ఆ వారాలు ఇండియా చేరుతాయనీ కూడా ఆతనుతెలిపాడు.

ఉత్పత్తిని హెచ్చించు
అవసరాలు తగ్గించు

చైనాతో పోరాటం ఇప్పట్లో ముగిసేదు కాదు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ఘాటన

పూనా, డిసెం 7

భారత భూభాగమునుండి చైనా శత్రుసైన్యాలను తరిమివేసేవరకు దేశములోని అన్నిరంగాలలో కృషిజయగాలని ప్రభుత్వము సాగిస్తున్న రక్షణ కృషిని బలపరచాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నమ్‌వార్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

నిన్న ఇక్కడ పెద్దబహిరంగసభలో ప్రసంగిస్తూ చైనీయులతో పోరాటము దీర్ఘకాలము కొనసాగే వ్యవహారమని ప్రజలు అందుకు ఆయత్తముకావాలని మాతృదేశ రక్షణకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని కోరారు.

రాష్ట్రంలో అంటు వ్యాధుల పరిస్థితి

అక్టోబర్ నెల వివరాలు

హైదరాబాదు, డిసెం 7

కలరా:- చిత్తూరు, తూర్పుగోదావరి, గుంటూరు, మహబూబునగర్, మెదకు, నెల్లూరుజిల్లాలలో కలరా వ్యాధి అక్కడక్కడా చెదురుమదురుగా ఉంది. అనంతపురం, కడపకృష్ణ, కర్నూలు, పశ్చిమగోదావరిజిల్లాలలో మాత్రము యీ వ్యాధి ఎక్కువగా వ్యాపించింది. మొత్తముమీద రాష్ట్రములో కలరావ్యాధి 1,851 మందికి సోకగా 466 మంది మరణించారు. అంతకుముందు నెలలో యీ వ్యాధి 1,152మందికి సోకి 414మంది మరణించారు. వ్యాధి వ్యాపించిన ప్రాంతాలలో ప్రజారోగ్యశాఖ ఉద్యోగులు 6,89,550 కలరా నిరోధక ఇంజక్షన్లు నిచ్చారు.

మశూచికం:-ఆదిలాబాదు, అనంతపురం, చిత్తూరు, కడప, తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణ, కర్నూలు, నెల్లూరు, నిజామాబాదు, పశ్చిమగోదావరిజిల్లాల్లో మశూచికం చెదురుమదురుగా ఉంది. మొత్తంమీద యీ వ్యాధి రాష్ట్రములో 78మందికి సోకి 19మందిమరణించారు. అంతకుముందు నెలలో యీవ్యాధి 72 మందికి సోకి 16మంది మరణించారు. ఈ వ్యాధి వున్న ప్రదేశాలలో ప్రజారోగ్యశాఖ ఉద్యోగులు ప్రాథమిక టీకాలతోసహా 9098టీకాలను వేశారు.

ప్లేగు:- గత అక్టోబరు నెలలో రాష్ట్రములో ఎక్కడాకూడా ప్లేగు వ్యాధిలేదు. ఈ వ్యాధి ఎవ్వరికీ సోకలేదు. ఎవరూ మరణించలేదు. అయినప్పటికీ ప్లేగువ్యాపించే ప్రాంతాలలో ప్లేగునిరోధకచర్యలను తీసుకున్నారు.

డిప్తీరియా:- 72మంది డిప్తీరియా రోగులను అక్టోబరునెలలో హైదరాబాదులోని జ్వర చికిత్సాలయములో చేర్చుకున్నారు.

ప్రేగు జ్వరము:- ప్రేగు జ్వరము వచ్చిన 76మందిని హైదరాబాదులోని జ్వర చికిత్సాలయములో చేర్చుకొన్నారు. ఇద్దరు మరణించారు.

పోలియో:- ముగ్గురు పోలియో వ్యాధిగ్రస్తులను గత అక్టోబరునెలలో హైదరాబాదులోని జ్వరచికిత్సాలయములో చేర్చారు.

నిజామాబాదుజిల్లా ఎస్. జి. టీ.ల సంఘం

నూతన కార్యవర్గం

నిజామాబాదు, డిసెం7

నిజామాబాదుజిల్లా ఎస్. జి. టీ. ల సంఘకార్యవర్గానికి యిటీవల జరిగిన యెన్నికలలో యీక్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షులు పాఠ్యక్షులు శ్రీయుతులు కె. పరశురాంరెడ్డి, టి. విశ్వనాథరావు. కార్యదర్శి శ్రీ ఎ. గోవిందరెడ్డి.

హైదరాబాద్‌నగరఎస్. జి.టీ.లసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. సురేంద్రనాథ్. ఎస్.టి. కన్నప్ప ఉకనాథ్‌ప్రసాద్ ప్రభృతులు సమావేశంలో ప్రసంగిస్తూ ఉదారంగా విరాళాలిచ్చి రక్షణనిధికి తోడ్పడవలసిందని సభికులకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10-15 గంటలకు విమానములో మద్రాసుకు బయలుదేరి వెళ్ళి మధ్యాహ్న సాయంత్రము హైదరాబాదుకు తిరిగివస్తారు.

శుభకృత్‌సం॥మార్గశిరశు॥త్రయోదశి
రా 8-13 భరణి వ 8-18
రా వ 2-10 మొ: 8-88 వరకు
(శాలివాహన శకము: 18-9-1884)
9-12-1962 ఆదివారము

శుభకృత్ సం॥ మార్గశిర శు॥ ద్వాదశి
రా 11-8 అశ్వని సా 5-24
వ వ 1-45 మొ: 8-12 వరకు
రా వ 2-9 మొ: 8-86 వరకు
(శాలివాహన శకము: 17-9-1884)
8-12-1962 శనివారము

"అనఘుం డింద్రియ హయభృత మనోరథ రథంబు నాఁగు మహిత జ్ఞానత్వ నిరూఢరశ్మి శక్తిని జననాయక దుష్పథమునఁ జనకుండంగన్,"

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 డిశంబరు 1962

శనివారము

ప్రధాని హెచ్చరిక

—[0]—

ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అస్సామ్ పర్యటన సందర్భములో గౌహతి, తేజ్‌పూర్ పట్టణాలలో జరిగిన బహిరంగ సభలలోను, పత్రికా ప్రతినిధుల సమావేశములోను ఉద్ఘాటించిన విషయాలను జాగ్రత్తగా గమనించవలసియున్నది. భారతదేశ భూభాగమునుండి కమ్యూనిస్టు చైనా ముష్కరులను గెంటివేయుట తథ్యమని ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరించినారు. ఇది వరకు చొచ్చుక వచ్చినంతసులభముగా యీ మారు కమ్యూనిస్టుచైనా దురాక్రమణ మూకలు ముందుకు వచ్చుట సాధ్యము కాదని, యిప్పుడు భారత సేనలు సర్వసన్నద్ధమై శత్రువును నేల మట్టముచేసే శక్తిని పుంజుకొన్నవనికూడ శ్రీనెహ్రూ వెల్లడించినారు. కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదులు దురాక్రమణను తొలగించనంత వరకు భారతదేశానికి విశ్రాంతి లేదని ప్రధాని ప్రజలను ఉద్బోధించినారు. పత్రికా ప్రతినిధుల సమావేశములో మాట్లాడుచు కమ్యూనిస్టు చైనా మూకలు భారత భూభాగము నుండి తమంతట తాముగా వెళ్ళిపోక పోయినచో భారత దేశము సైనికచర్యను తీసుకొని చైనా కమ్యూనిస్టు ముష్కరులను మెడపట్టి నెట్టివేయగలదని ప్రధాని స్పష్టమైన మాటలలో హెచ్చరించినారు. ఈ హెచ్చరిక చాల ముఖ్యమైనది. భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ చేసిన యీ హెచ్చరిక తుష్కమైన మాటల పోగు కాదు; యీ హెచ్చరిక వెనుక అజేయమైన ప్రజాబలము, అకుంఠితమైన దీక్ష, పటుతరమైన సన్నాహాలు, ప్రపంచ ప్రజల సహకార సానుభూతులు ఉన్నవని ప్రత్యేకించి చెప్పవలసియున్నది. ఇది కమ్యూనిస్టు చైనాకు తెలియని సంగతికాదు. భారత ప్రధాని తేజ్‌పూర్‌లో చేసిన హెచ్చరిక పెకింగులోని కమ్యూనిస్టు నియంతలగుండెలలో నిశ్చయముగా కంపమును కలిగించగలదు.

ఇంతవరకును భారతదేశము సహజీవనాన్ని గురించి, శాంతియుత సంప్రదింపులను గురించి మాత్రమే మాట్లాడినది. కమ్యూనిస్టు చైనా అభివృద్ధి నిరోధకులు దురాక్రమణ ప్రారంభించిన తరువాతగూడ భారత దేశము 'యుద్ధ మనస్తత్వాన్ని' అలవరచుకొనలేదు; కమ్యూనిస్టు చైనా మూకల దాడిని యెదుర్కొని త్రిప్పి కొట్టవలెనన్న దృష్టితోనే మనము వ్యవహరించినాము; కమ్యూనిస్టుల దురాక్రమణను ప్రతిఘటించి పిదప శాంతియుత సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకొనవలెనన్నది మన దృక్పథము. కాని యీదృక్పథాన్ని మన బలహీనతగా కమ్యూనిస్టు చైనా భావించినది; భారత దేశము యుద్ధానికి తగ్గట్టుగా సిద్ధము కాలేదని కమ్యూనిస్టు చైనా ముష్కరుల అభిప్రాయము. అందుచేతనే కమ్యూనిస్టు చైనానియంతలు అంత సాహసానికి తెగించి మన భూభాగముపై యుద్ధము ప్రారంభించినారు. ఈ యుద్ధ పర్యవసానము ఒక విధముగా మన దేశానికి లాభప్రదముగా పరిణమించినది. మన స్వాతంత్ర్యాన్ని, మన ఉనికిని, మన ఆత్మగౌరవాన్ని కాపాడుకొనుటకు యీనాడు యుద్ధానికి సర్వసన్నాహాలను చేసుకొనవలసి వచ్చినది. గడచిన నెల రోజుల పరిణామాలు, పరిస్థితులు మనదేశస్వరూపాన్నే మార్చివేసినవి. ఇంత సత్వరంగా తమమీద యెదురు దాడిచేయడానికి భారతదేశము సిద్ధముకాగలదని? బహుశః కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులు అనుకొనియుండరు. అందువలననే ప్రధాని శ్రీ నెహ్రూ తేజ్‌పూర్ కంఠారావము కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదులకు భయోన్మాదాన్ని కలిగించక తప్పదు.

ఒకవైపున సమరసన్నాహము జరుగుచున్నప్పటికిని మరొకవైపున భారతదేశము శాంతియుత పరిష్కారానికి సంసిద్ధముగానే యున్నది. బుద్ధితెచ్చుకొని చైనా కమ్యూనిస్టు కిరాతక మూకలు మన భూభాగమునుండి బయటికివెళ్ళిపోయినచో, కనీసము సెప్టెంబర్ యెనిమిదవ తేదీ నాటికి ముందున్న పరిస్థితినైనా పునరుద్ధరించినచో భారత దేశము సంప్రదింపులకు తయారు కాగలదు. అయితే కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదులకు అబద్ధాలు, అవినీతి, కుట్ర, మోసము సహజముగా నున్న లక్షణాలు. అందుచేత మనము సర్వదా అప్రమత్తతతో మెలగవలసిన అవసరమున్నది. ఏక్షణములోనైనను కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులు వెన్నుపోటుపొడవడానికి వెనుదీయరు, ఈ విషయాన్ని మనము యెన్నడును మరచిపోకూడదు.

చైనాపై హరీంద్రుని కొత్త గేయం

హైదరాబాద్, డిసెం 7

ప్రఖ్యాత కవి శ్రీ హరీంద్రనాథ ఛట్టోపాధ్యాయ ఆలిండియా రేడియోకు చైనా దండయాత్రను నిరసిస్తూ గేయం వ్రాసి ఇచ్చారు. చైనీయులు ఇన్నాళ్ళు మనల్ని మోసగించడానికి వాడుకున్న "హిందీ చీనీ భాయి భాయి" గేయం కూడా మునుపు శ్రీ హరీంద్రనాథ్ వ్రాసి ఇచ్చినదే.

తన నూతన గేయాన్ని అడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి వార్షికోత్సవ సందర్భంగా నేడు హార్షధ్వనుల నుధ్య హరీంద్రనాథ్ చిదివి వినిపించారు.

నాగార్జున సాగర్ డాములో జాతీయ రక్షణ నిధికై ప్రణ దానము చేయుచూసిమెంటు అడుసును మోయుచున్ననూపరింటెండింగ్ ఇంజనీర్ రంగనాథస్వామి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాటూరు గోపాలరావు గారలు.

గ్రామాభ్యుదయానికి ఏకోపాధ్యాయ పాఠశాలలే కీలకం

దక్షిణ రాష్ట్రాల సెమినార్‌లో చేయబడిన సూచనలు

హైదరాబాదు, డిసెం 7

ఇటీవల తెంగుళూరులో జరిగిన ఏకోపాధ్యాయ పాఠశాలల దక్షిణ రాష్ట్రాల సెమినార్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ దెలిగేట్లుగత ఆదివారం తిరిగివచ్చారు. మేధ్రల్ ప్రభుత్వ ప్రాథమిక శిక్షణాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణారావు అనంతపూర్ ప్రాథమిక శిక్షణాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ జాన్ జరిమయ్య, మహబూబునగర్ సీనియర్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ యం. రంగారావు, గూటి ఎక్సైంజవ్ ఆఫీసర్ శ్రీ ఎన్. కృష్ణమూర్తి, నేషనల్ అవార్డు విన్నర్ శ్రీ కె. వి. చౌదరి ఆంధ్రప్రదేశ్ దెలిగేట్లుగా పాల్గొన్నారు. దేశములోని ప్రాథమికపాఠశాలలలో సుమారు 40 శాతములో నున్న ఏకోపాధ్యాయ పాఠశాలల సమర్థవంతమైన నిర్వహణకు యీ సెమినార్ సమగ్రమైన సిఫారసులు చేసింది. గ్రామాభ్యుదయానికై ఏకోపాధ్యాయ పాఠశాలలే కీలకమని ప్రధాన సూచన చేయబడింది. ఢిల్లీలోని నేషనల్ ఎడ్యుకేషనల్ రిసర్చ్ అండ్ ట్రెయినింగ్ ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడిన యీ సెమినార్‌ను మైసూర్ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు నిర్వహించారు. రాష్ట్రదెలిగేట్లు శ్రీ రామకృష్ణారావు, శ్రీ రంగారావు తెంగుళూరులోనిప్రభుత్వ ఎడ్యుకేషనల్ రిసర్చ్‌బ్యూరోచే ఆహ్వానింపబడి, అందలి వివిధ శాఖలను డిప్యూటి డైరెక్టర్ శ్రీ టి.వి. తిమ్మగౌడ్‌చే పరిచయము చేయబడ్డారు. ప్రాథమిక పాఠశాలల వాచ్య పుస్తకములపై బ్యూరోచేసిన పరిశోధన కృషిని దెలిగేట్లు ప్రశంసించారు. సాంఘిక విద్యావ్యాప్తికై మైసూరురాష్ట్రంలో జరిగిన కృషిని శ్రీ తిమ్మగౌడ వివరించారు. దెలిగేట్లు రాష్ట్ర ఉపవిద్యామంత్రిడిని సందర్శించిఆంధ్రప్రదేశ్‌లో జరుగుచున్న విద్యాకృషిని గురించి ఎరుకపరిచారు. కన్నడ, తెలుగు భాషలకు ఒకే లిపి ఉండుట మంచిదని కూడా సంభాషణలలో వ్యక్తమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘము ప్రచురించుచున్న "మేధావి" పంచాయతీరాజ్య ప్రత్యేక పంచికను సంఘపు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ పి. వి. రామకృష్ణారావు విద్యామంత్రి, ఉపవిద్యామంత్రిడికి బహూకరించారు. సెమినార్‌కు సంబంధించిన సిఫారసుల ప్రతి రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ అందజేయబడింది.

చైనాకు బ్రిటిష్ విమానాలు ఇచ్చే నిర్ణయం మారాలి

రాంచి, డిసెం 7

సివిలియన్ వాడకానికి భారీ రవాణా విమానాల్ని బ్రిటన్ నుండి చైనాకు పంపాలని చేయబడ్డ అంశముపై ఇక్కడ బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్ మాన్ ప్రస్తావించి ఆ నష్టాలు ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా మారవలసి ఉంటుందన్నాడు. ఇండియాకు అయుధాల సప్లయి పట్ల వరతుతేమీ లేదని బ్రిటన్ ఎంతకాలం కావలిస్తే అంతకాలంలో అయుధాలు సప్లయి చేస్తుందని ఆతడన్నాడు. దండయాత్ర నిరోధానికి భారత ప్రభుత్వ దృఢ నిర్ణయాన్ని పైనికుల స్థయిర్యాన్ని ఆడడు అభినందించాడు.

రాంచీ - హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెం 7

ఆగ్నేయ రైల్వేకుచెందిన పరిధిడిచాండిల్ రైలుస్టేషన్ల మధ్య 1910-7 మైలువద్ద 1962 అక్టోబరు 30 వ తేదీ రాత్రి సుమారు 8 గం॥ 58 నిముషాలకు 84 వ నెంబరు డౌన్ రాంచీ, హౌరా ఎక్స్‌ప్రెస్‌బండి పట్టాలుతప్పి పోయి ప్రమాదానికి గురికావడానికి గల కారణాలను గురించి రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తాలూకు రైల్వే భద్రత విభాగము (కలకత్తా) అధికారి కమిటివారు దర్యాప్తు జరిపి సాంగంత నివేదికను అందజేశారు. ఎవరో తెలియని కొంతమంది రైలుమార్గాన్ని పాడుచేయడమే ఈ ప్రమాదానికి కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రమాదములో ఒక ప్రయాణీకుడు మరణించాడు. పదముగ్గురికి స్వల్పమైన గాయాలు తగిలాయి.

కైరో - ఆఫ్రికాలకు చైనా ప్రత్యేక ప్రతినిధి రాక

సరిహద్దు వివాదంలో తమ వాదనను వినిపించడానికి

కైరో, డిసెం 7

ఇండియా-చైనా సరిహద్దు వివాదములో తమ వాదనను వినిపించడానికి చైనా ప్రభుత్వము ప్రత్యేక దూతను కైరోకు పంపింది. ఈతను బర్మాఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ అధికారులకు ఇక్కడి ఆఫ్రికా, ఆసియాప్రజల సంస్థ శాశ్వత కార్యాలయాలకు చైనా ప్రభుత్వ దృక్పథాన్ని వివరిస్తారు.

ఈ పెకింగ్ ప్రతినిధి యాంగ్‌చౌ ఎస్ లేనుండి ప్రసిడెంట్ నాసరుకు స్నేహ సందేశాన్ని ఒకటి తీసుకొని వచ్చాడట. యాంగ్ కైరో నుండి ఘనాకు వెళ్ళిమక్కుమానుకూడా కలుస్తాడు.

జహీరాబాద్ మున్సిపల్ ఛైర్మన్ల ఫలితాలు

జహీరాబాదు, డిసెం 7

జహీరాబాదు టౌను మున్సిపల్ యెన్నికలు యీనెల 4న జరిగాయి. యెన్నికలలో పోటి చేసిన యునైటెడు సిటిజన్సు ఫ్రంట్‌కు 8 స్థానాలు కాంగ్రెసుకు 7 స్థానాలు లభించాయి. యెన్నికల ఫలితాలు నిన్న ప్రకటించబడ్డాయి. గెలుపొందినవారి పేర్లు యీ క్రింద యివ్వబడినవి. యునైటెడుసిటిజన్సుఫ్రంట్ శ్రీయుతులు యాకుల్ ఘోరి, ముస్తీ మస్తాన్ సాహెబ్, రయిసుద్దీన్, నరసప్ప, తుక్కయ్య, విశ్వనాథ్ ఆర్య, మెహతాబ్ ఖులేషి, సాదత్ ఘోరి, శ్రీయుతులు రేనప్పపట్కూర్, శ్రీనివాస్ రావు, రాధాకిషన్, రామరెడ్డి, అబుల్ గఫూర్, నర్సప్ప నమల్, వల్లభదాస్. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన వెంటనే గెలుపొందిన వారిని పురవీధులలో వూరేగించటము జరిగింది. అనంతరము అభినందన సభ జరిగింది.

సాయంకళాశాల విద్యార్థులచే 6 వేల విరాళం

నగరంలో మరికొన్ని విరాళాలు

హైదరాబాద్, డిసెం 7

హైదరాబాద్ సాయం కళాశాల విద్యార్థి సంఘాధ్వర్యమున రక్షణ నిధికై సమర్పించబడినది. 6 వేలు ప్రత్యేక సమావేశంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ డి.యస్. రెడ్డికి అందజేయబడినాయి. డా॥ రెడ్డి ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ విద్యార్థులు పొదుపునలవరచుకొని అందువల్ల మిగిలే డబ్బును నిధికి విరాళ మీయాలని సూచించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయవసతి గృహాలవిద్యార్థులు ప్రతిమాసం రెండు పూటల భోజనం, రెండుపర్యాయాల మీతాను మాని, ఆ విధంగా మిగులు డబ్బును రక్షణనిధికీయాలని తీర్మానించారు, వార్షికోత్సవాలలో గూడా మిత్రులి పాడువు వహించి మిగులు జాటగుతబ్బునునిధికీయాలని నిర్ణయించారు.

భారతీయ సురక్షాసహితీసంఘము (ఫూల్ చేటు) రక్షణ నిధికై 1511 లు సేకరించి విరాళముగా అందజేసింది.

అఖిల హైదరాబాద్ శ్రీ యాతవ్ సేవాసంఘంఅధ్యక్షుడు, ఇతరకార్యాలయ సిబ్బందిరక్షణనిధికై రు. 1151లు ముఖ్యమంత్రికి అందజేశారు.

నిర్ సిల్క్, సిర్పూర్ - కాగజ్‌నగరులోని కార్మికులు ప్రతినెలా ఒక్కరోజు జీతాన్ని విరాళంగా ఇవ్వాలని యేకగ్రీవముగా తీర్మానించారు.

రిక్కాబజారు హైస్కూలు విద్యాసంఘ ప్రారంభోత్సవం

(స్వ. వి.)

ఖమ్మం, డిసెం 7

స్థానిక రిక్కాబజారు ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘప్రారంభోత్సవము యీనెల 6న జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ ఆర్. రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కలెక్టరు శ్రీ యం. అసదుల్లాసయీద్‌గారు పాల్గొన్నారు.

విద్యార్థులు విజ్ఞాన తృష్ణ గలిగిన వారై జాతీయశక్తిని ఇతోధికముగా పటిష్ఠముచేయడానికి సమర్థతను గడించాలనీ మానసిక వికాసానికి దోహదం చేసే కార్యక్రమాలపట్ల అమితాసక్తిని గలిగివుండాలనీ, కలెక్టరుగారు ఉద్బోధించారు.

ఈ సమావేశములో శ్రీయుతులు రాంకిషోర్, జిల్లాసోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ తదితరులు ప్రసంగించారు.

ప్రసిద్ధ ఉర్దూకవి శ్రీ సికందర్ మొహసింగ్ చైనాతురాక్రమణ చర్య నిరసనగా తాము రచించిన స్వీయ కవితను వినిపించారు.

ఖమ్మంలో కొత్త సినీథియేటర్

ఖమ్మంలో శ్రీయుతులు ఆర్. సురేంద్రరెడ్డి, మద్దిపిచ్చయ్యగారలు ఇటీవల నూతనముగా నిర్మించిన సినిమాహాలు "శ్రీనివాస్ మహాల్"కు జిల్లా కలెక్టరు శ్రీ యం. అసదుల్లా సయీద్ ప్రారంభోత్సవము చేశారు.

జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా పతాకావిష్కరణ చేశారు. శ్రీ పచ్చరాజు రంగారావు కృతజ్ఞతలు తెలిపారు.

మైసూర్‌లో మోటార్ శకటాల పన్ను

బెంగ్లూర్, డిసెం 7

మైసూర్ ప్రభుత్వ ఖజానాకు సాలీనా రూ॥ 75 లక్షల ఆదనపు ఆదాయాన్ని తెచ్చే విధముగా మైసూర్ మోటార్ శకటాల పన్ను చట్టం సవరింపబడింది. నిన్న ఈ సవరణ బిల్లును మైసూర్ శాసన సభ ఆమోదించింది.

ఉస్మానియా బి. ఇ. [క్రొత్త] పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెం 7

1962 సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో జరిగిన బి. ఇ. 1, 2, 3 సంవత్సరాలు (క్రొత్త) (సివిల్, మెకానికల్, ఎల్క్ట్రికల్, మైనింగ్, టెలికమ్యూనికేషన్) పరీక్షలలో ఉత్తీర్ణులయినవారు.

బి.ఇ. 1/5

ప్యాసయినవారు : 1 8 10 11 91 92 102 మరియు 108.

కంప్లీటు చేసుకున్నవారు: 15 16 19 22 24 26 28 32 33 34 35 36 37 39 40 41 43 44 45 46 47 49 50 51 52 53 54 55 56 57 58 59 60 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 121 122 125 126 131 132 133 134 136 137 138 139 142 144 145 146 147 148 150 151 152 154 155 156 157 160 161 162 163 164 165 166 167 168 169 170 171 172 173 174 176 177 178 179 181 234 241 242 246 247 255 257 258 259 260 261 266 269 270 271 272 274 278 279 282 285 286 289 290 291 292 293 294 296 297 298 299 300 303 304 305 306 307 308 309 311 312 313 314 315 316 317 318 319 320 321 322 323 324 325 326 327 328 329 330 331 332 333 334 335 336 337 338 339 340 341 342 343 344 345 346 347 348 349 350 351 352 353.

కొన్ని సబ్జెక్టులలోతప్పి పైతరగతి చదువుటకు అనుమతింపబడిన వారి సంఖ్య స్థలాభావంవల ఇవ్వబడలేదు.

బి.ఇ. 1/4

ప్యాసయినవారు: 2 6 26 32 38 51 60 61 62 67 75 78 82 85 156 159 160 165 170 171 670.

కంప్లీటుచేసుకున్నవారు: 94 95 96 97 98 101 103 104 105 106 107 108 110 113 114 115 116 117 118 119 120 121 122 123 124 125 126 127 128 129 130 131 132 133 134 135 136 137 138 139 140 141 144 145 146 147 148 149 150 151 152 153 181 183 184 185 188 191 194 195 196 198 200 201 202 203 204 205 207 208 209 210 211 212 213 215 216 217 218 220 221 222 223 224 225 226 227 228 229 230 231 232 233 234 235 236 237 238 239.

కొన్ని సబ్జెక్టులలోతప్పి పైతరగతి చదువుటకు అనుమతింపబడిన వారి సంఖ్య ఇవ్వబడలేదు.

బి.ఇ. 3/4

ప్యాసయినవారు: 240 248 251 254 271 272 274 275 288 289 295 296 297 299 301 302 305 311 317 318 319 321 322 324 325 326 329 330 331 332 333 335 337 339 342 344 345 346 348 350 352 357 362 364 367 370 371 454 455 456 458 460 461 462 464 465 466 468 469 472 474 475 477 478 479 480 482 484 485 486 491 494 497 499 501 502 503 504 505.

కంప్లీటు చేసుకున్న వారు : 375 376 377 378 379 380 381 382 383 384 385 386 387 388 389 390 392 393 394 395 396 397 398 399 400 401 402 403 404 405 406 407 408 409 410 411 412 413 414 415 416 418 419 420 421 422 423 424 425 426 427 428 429 430 431 432 433 434 506 507 508 509 510 511 512 513 514 515 516 517 518 519 520 521 522 523 524 525 526 527 528 529 530 531 532 533 534 535 536 537 538 539 540 541 542 543 544.

కొన్ని సబ్జెక్టులలోతప్పి పైతరగతి చదువుటకు అనుమతింపబడిన వారి సంఖ్య ఇవ్వబడలేదు.

బి.ఇ. 2/4 (మైనింగ్)

ప్యాసయిన వారు : 436 443 445.

కంప్లీటు చేసుకున్న వారు : 451 మరియు 452.

కొన్ని సబ్జెక్టులలోతప్పి పైతరగతి చదువుటకు అనుమతింపబడిన వారి సంఖ్య ఇవ్వబడలేదు.

బి.ఇ. 2 పాత (సివిల్)

నెం. 545 కంప్లీటుచేసుకున్నాడు.

బి.ఇ. 2 (పాత) మెకానికల్

నెం. 546 పైతరగతి చదువుటకు అనుమతింపబడినాడు.

బి.ఇ. 2 (పాత) ఎల్క్ట్రికల్

నెం. 550 కంప్లీటుచేసుకున్నాడు.

బి.ఇ. 3/4 (సివిల్)

ప్యాసయినవారు : 551 553 554.

కంప్లీటు చేసుకున్న వారు : 558 559 560 561 562.

కొన్ని సబ్జెక్టులలోతప్పి పైతరగతి చదువుటకు అనుమతింపబడిన వారి సంఖ్య ఇవ్వబడలేదు.

బి.ఇ. 3/4 మెకానికల్

ప్యాసయిన వారు: 564 565 567 568 569 570 573 574 668.

కంప్లీటుచేసుకున్నవారు: 577 578 579 580 581 582 583 584 585 586 587 588 589 590 591 592 593.

కొన్ని సబ్జెక్టులలోతప్పి పైతరగతి అనుమతింపబడినవారి పేర్లు ఇవ్వలేదు.

బి.ఇ. 3/4 (ఎల్క్ట్రికల్)

ప్యాసయిన వారు : 596 598 599 603 604 605 609 611.

కంప్లీటు చేసుకున్న వారు : 615 616 617 618 619 620 621 622 623 624 625 626 627.

కొన్ని సబ్జెక్టులలోతప్పి పైతరగతి అనుమతింపబడిన వారి పేర్లు ఇవ్వబడలేదు.

బి.ఇ. 3/4 (టెలికమ్యూనికేషన్)

నెం. 633 కంప్లీటుచేసుకున్నాడు.

కాస్పియన్ సముద్ర మట్టాన్ని పెంచేపథకం

మాస్కో, డిసెం 7

గడచిన 80 ఏండ్లలోనూ కాస్పియన్ సముద్రమట్టం 2.5 మీటర్లు తగ్గిపోయింది. శాస్త్రజ్ఞులు గోర్కీ-గోర్కీ అఖాతములో 7 నందలకోట్ల టన్నుల సల్ఫేట్ నిధులున్నట్లు అంచనా వేయబడింది ఈ అఖాతం సముద్రం నుండి వేరై ఎండిపోయే ప్రమాదముంది. అయితే శాస్త్రజ్ఞులు కాస్పియన్ సముద్రమట్టాన్ని పెంచేపథకమొకటి తయారుచేస్తున్నారు. ఉదాహరణకు, ఈ సముద్రపు మధ్యభాగాన్ని దాని ఉత్తరభాగముండి వేరుచేసే 4 వందలు కిలోమీటర్ల పొడవుగల మట్టి ఆనకట్ట ఒకటి వెయ్యాలని ఆర్యాస్ అపోల్లెవ్ సూచించారు. ఉత్తర ప్రాంతపు నదులలోని జలనువునిరుపు ఓల్గా నదిలోకి మళ్ళించాలనీ, అందువల్ల కాస్పియన్ సముద్రానికి తగినంతనీరు చేరుతుందనీ ఇంజనీరు డ్మిత్రీవ్ ప్రతిపాదించారు. ఉత్తర ప్రాంతపు నదులయిన పెచోరా, విచెగ్దా నదుల నీరు కాస్పియన్ సముద్రములో పడేట్లయితే త్వరగా పెరిగి, కొన్ని దశాబ్దాలలో నేటినిటిజారత తొలగిపోతుందనీ అకాడెమీషియన్ శాస్త్రవేత్త కమమ్‌గ్యూల్ అంచనా వేశారు.

ఇంగ్‌హాకా కనుమ

చైనాసైనికులు ఖాళీచేశారని వార్త

పారిస్, డిసెం 7

డిసెంబర్ మొదటితేదీన చైనా సైన్యాలు యింగ్‌హూ కనుమనుండి ఉపసంహరింపబడినవని సిన్హుచైనా వార్తాసంస్థ నిన్న లాసానుండి అందిన వార్తను విడుదల చేసింది.

పెకింగ్ రేడియో ప్రసారం చేసిన ఈ వార్తలో లోయిదితాకు దక్షిణంగా 65 కిలోమీటర్ల దూరంలో ఈ కనుమ కలదని తెలుపబడింది. పర్వతశ్రేణులు మరియు దట్టమైన అడవులమధ్య యీ కనుమ ఉన్నదట.

చైనా సైనికులు ఈ ప్రాంతాన్ని ఖాళీచేసేముందు తాము త్రివ్వి న కందకాలు పూడ్చివేశారట. డిసెంబర్ ఒకటవతేదీ ఉదయం చైనీసు సైనికులు లంకా చైనానిసది ఉత్తరపుఉడ్డు దిశగా వెళ్ళారనిగూడ ఈవార్తాసంస్థ సూచించింది.

అంతర్జాతీయ రేడియో సంప్రదింపుల సంఘ సమావేశం రద్దు

న్యూఢిల్లీ, డిసెం 7

1963 జనవరి- ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరుగవలసివున్న అంతర్జాతీయ రేడియో సంప్రదింపుల సంఘము పదవ సర్వసభ్య సమావేశం రద్దుచేయబడింది ఇంతకు పూర్వము యీ సమావేశాన్ని న్యూఢిల్లీలో జరుపవలసిందిగా కోరివున్న భారత ప్రభుత్వం, విస్తృత జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా ఆహ్వానాన్ని ఇప్పుడు ఉపసంహరించుకున్నది.

హైదాబాద్ పిలువు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అతీర్ణవ్యాధులు, నెత్తురు వెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైదరాబాదు నందు ప్రతి నెల 11 తేది.

ఉ॥ 10 నుండి సా॥ 4-00 వరకు.

తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 8840)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

మీకు కావలసిన

బోల్ట్‌లు, నట్లు, రివెట్స్ కొఱకు తయారుచేయువారు

ఇండియన్ స్టీల్ & వైర్ ప్రొడక్ట్సు లిమిటెడ్

కాశానగర్ డబ్ల్యు. పి. మార్కు సంప్రదించండి: డిస్ట్రిబ్యూటర్స్:

KANTILAL & BROTHERS

అన్నివిధములైన బోల్ట్‌నట్స్, వైర్‌నైల్స్ క్యాప్‌స్క్రూలు, పాకెట్‌స్క్రూలు. వాషర్స్ మొదలగువాటికి స్టాకిస్టులు కూడా

150, Narayan Dhuru St., Bombay-3, Phone: 322759.

దిబాన్ దేవిడివద్ద

రేపే ఉ॥ 10-0 గం.

జేలం అమ్మకం

పెద్ద మొత్తములగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుపకమ్ములు, గర్డర్లు కరుగేకొద్దీ జింక్ షీట్లు అనేక రకముల నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, ప్రాకారీ, డ్యూరీలు, పైకిళ్ళుగృహాలంకరణ వస్తువులు గలవు.

నేడే తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్. ఫోన్: 5111

దేశ రక్షణ నిధికి- సహాయం చెయ్యండి

అద్భుత నాటక ప్రదర్శనము

తేది. 11-12-62 రాత్రి 7-30 గంటలకు

రవీంద్ర భారతి నేషనల్ థియేటరులో

ఆంధ్రప్రదేశ్ కళాకారుల యుద్ధనిధి సంఘం ఆధ్వర్యాన విద్యార్థి నాటక సంఘం హైదరాబాద్ వారిచే "రవీంద్ర" మల్లాది వేంకట కృష్ణ శర్మ గారిచే రచింపబడిన

భారత విజయం-చైనాపతనం

ప్రప్రథమ యుద్ధ నాటక ప్రదర్శనము

ప్రశాంత భారత ప్రజాస్వామ్య విధానముపై, కత్తికట్టిన కపట కమ్యూనిస్టు చైనా దురాగతాన్ని ప్రతిఘటించి, అంతిమ విజయం సాధించుటకై ప్రజల కర్తవ్యాన్ని వ్యక్తీకరించే వీర శృంగార హాస్య రస భరితమైన మహోజ్వల నాటకము. జాతీయాభిమానముగల ఆంధ్రులెల్లరు తప్పక విచ్చేసి విద్యార్థుల ప్రబోధం విని- విజయశంఖం పూరించండి.

రేట్లు :- రు. 25-00, 5-00, 3-00, 2-00.

టిక్కట్లు దొరుకు స్థలాలు:- న్యూ తాజ్‌మహల్ హోటి, తాజ్‌మహల్ ఆబిడ్, ఇండియా కాఫీ హౌస్ చిక్కడపల్లి, స్వరాజ్య భవన్ చిక్కడపల్లి న్యూ మైసూర్ కేఫ్ ఆబిడ్‌రోడ్, హోటల్ బృందావన్ ఆబిడ్‌రోడ్, రవీంద్రభారతి నేషనల్ థియేటర్.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

డిసెంబర్ 9 ఆదివారం

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30అమరవాణి, 7-45అమీర్ హుసేన్ ఖాన్: తర్రా, ఠీన్‌కాఫీ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్క్ ట్యూన్స్, 8-35 సుబద్ధసంగీతం, 8-45 పిల్లలకుపాటలు 9-00 బిట్సోం కెలియే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సంగీత్, 2-10 ఉ-వా, 2-30 బాలవినోదం, 3-00 తరుణభారతి (విజయవాడ నుండి రిలే). 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, 7-00 తె-వా, 7-15 మెహఫిల్ షేర్: స్వీయ కవిత (ఉర్దూ) డా.వహీద్ అఖ్తర్, 7-30 వాద్యబృందము, 8-00 చిత్రసీమ, 8-30 అమీర్ ఖాన్: ఖయాల్, 8.55 ఆంగ్లములో, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9.30 ఢిల్లీ నుండి రిలే, 9-45 మగం సంగీత్, 10-00 అమీర్ ఖాన్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (8355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 డి. సరోజ, వి.వి. కనకదుర్గ:వయొలిన్ పుచ్చా సుబ్బారావు: మృదంగము 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయసంగీతం 2-30 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-15 జతిస్వరం: వాద్యచిత్రం సమర్పణ:నిలయవిద్వాంసులు, నిర్వహణ: పి.కుప్పుస్వామి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 సం గీ తా మృ తం.

పశ్చిమజర్మనీలో మగదిక్కు లేనిస్త్రీలు 23 లక్షలమంది

బిన్నెడెన్, డిసెం 7

నేడు పశ్చిమజర్మనీలో మగదిక్కులేని స్త్రీల సంఖ్య ఇరవైమూడులక్షల మంది యని జర్మన్ ప్రభుత్వ సంఖ్యా వివరాల కార్యాలయం ప్రకటించింది ఇందులో పది లక్షలమంది ఇరవైఐదు సంవత్సరాలు దాటిన వృద్ధస్త్రీలు. ఒక లక్ష పదహారు వేలమంది ఇరవై ఐదేళ్లలోపుయువకులు. మొత్తముమీద ఆరవై మూడు పాయింట్ ఐదు శాతం కుటుంబాలు. ఇరవై ఎనిమిది పాయింట్ మూడు అర్హులు జీవితంలో వివాహమే ఆడలేదు. ఐదు పాయింట్ తొమ్మిది పరసెంటు విడాకులిచ్చుకున్నవారైతే రెండు పాయింట్ ఐదు పరసెంటు భర్తల నుండి విడిపోయిన భామలు, ఇరవై ఐదేళ్ళలోపు యువకుల్లో తొంభై శాతం పరసెంటు నలభై యోధ్యోపడి దాటిన వారిలో డెబ్బై ఏడు పరసెంటు పూటకూళ్ళు వసతి గృహాలు నిర్వహిస్తున్నారు. మూడింట ఒకవంతు స్త్రీలు మాసానికి రెండువందల డాన్‌మార్కులు ఆర్జిస్తున్నారు. ఎనభై పరసెంటు వృద్ధాప్య పెన్షన్ పొందుతున్నారు. బ్రతుకు తెరువు చూసుకుంటున్న స్త్రీలలో నలభై తొమ్మిది పరసెంటు ప్రభుత్వ ఉద్యోగాలలోను ముప్పై ఎనిమిది పరసెంటు కార్మికులుగాను, పదమూడు పరసెంటు విడివృత్తుల్లోను నిమగ్నులై ఉన్నారు. డెబ్బై వాలు పరసెంటు పాంథిక భద్రత వధకంక్రిందపోషింపబడుచున్నారు. (యు.పి యస్)

దేశరక్షణకు త్యాగమే ప్రధానం

హుస్నాబాదుసభలో శ్రీ పి.వి. ప్రకటన

మహబూబునగర్, డిసెం 7

హుస్నాబాదులో గత శుక్రవారం నాడు శ్రీ లక్ష్మీకాంతరావు ఎం.ఎల్.ఏ. అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో రాష్ట్రమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రసంగిస్తూ యీనాడు దేశరక్షణకు ప్రజల త్యాగము ఎంతో అవసరమై వున్నదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. చైనా దురాక్రమణ చర్యలను ప్రతిఘటించుటకు ప్రజలు సర్వస్వన్నద్ధులు కావలసిందని విజ్ఞప్తి చేశారాయన.

ప్రతివ్యక్తి తన ఆదాయములో 10 శాతాన్ని విరాళముగా యివ్వడానికి ముందుకురావాలని దానివల్ల పంచాయతీ సమితి తలపెట్టిన లక్షనిధి సేకరణ కార్యక్రమము జయప్రదము కావడానికి వీలు కాగలదన్నారు.

పాట్రాటూలో ధర్మల్ విద్యుత్ కేంద్రం

పాట్నా, డిసెం 7

బిహార్ విద్యుచ్ఛక్తిబోర్డు మరియు రష్యా మధ్య హజారీబాగ్ జిల్లాలోని పాట్రాటూలో నాల్గువందల మెగావాట్ల ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నిర్మించుటకు కుదుర్చుకున్న ఐదు ఒప్పందాలు నిర్ణీతకార్యక్రమాన్ని అనుసరించి అమలు జరుగుతున్నవని విద్యుచ్ఛక్తి మంత్రి పార్లమెంటరీ సెక్రటరీ ధుమర్ లాల్ బైథా తెలిపారు. ఈ ఒప్పందాలు గత సెప్టెంబర్ 6 వ తేదీన పాట్నాలో జరిగినవి.

రాధ, జయలక్ష్మి, 10-35వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ, 7-30 నేటివిశేషం, 7-35 అమరవాణి (హైదరాబాద్ నుండిరిలే).7-45త్యాగరాజ కృతి సమూహ్నాయం- డి. పట్టమతి, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30పాలవెల్లి,9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 దేవేంద్ర ముద్దేశ్వర్: వేణువు. 1-00 శిష్టు ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి, 1-50 లలిత సంగీతం: వి. వరళ, 1-50 తె-వా, 2-00వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 తరుణభారతి, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పంత, 8-00 వి.విశ్వనాథం:వీణ, కె. హనుమంత రావు, మృదంగం, 8-55 ఆంగ్లంలో, 9-00 ఆం-వా, 9-15 లలితసంగీతం:వి.వరళ, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 వాద్య సంగీతం, 10-00 శిష్టు ప్రభాకరకృష్ణమూర్తి శాస్త్రి, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆర్. టి. సి. సంస్థ నిర్వహణ నివేదిక

రాష్ట్ర కార్మిక మంత్రి శాసనసభకు సమర్పణ

హైదరాబాదు, డిసెం 7

రాష్ట్రంలో బస్సురూట్ల జాతీయకరణ కార్యక్రమము పూర్తి అయినవాడు ఆర్.టి.సి. సంస్థ సుమారు 8వేల బస్సులు 30వేల మంది సిబ్బంది కలిగివుంటుంది. బస్సు రూట్ల జాతీయకరణ 1958 సంవత్సరము నాటికి పూర్తిచేయడానికి రూ. 10 కోట్లు అవసరమై వున్నవి. ఈ కార్యక్రమం అమలుకు వర్తమాన పంచవర్ష ప్రణాళికాకాలములో రూ. 4.67 లక్షలు కేటాయించబడగలవని తెలుస్తున్నది.

ఈ మొత్తములో రాష్ట్రం యిచ్చే రూ. 3.50 కోట్లు, కేంద్రము యిచ్చే రూ. 1.17 కోట్లు చేరివుంటాయి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు సంబంధించిన 1958-61 సంవత్సరాలనివేదికలోయీ అంశాలు పేర్కొన బడ్డాయి. ఆర్.టి.సి. సంస్థ నివేదికను రాష్ట్ర కార్మికశక్తిమంత్రి ఈమధ్యఅసెంబ్లీకి సమర్పించారు.

ఆర్.టి.సి. సంస్థకు లభించిన రూ. 4.67 కోట్లు సద్వినియోగము చేయడానికి సంస్థ అధికారులు నిశ్చయించినట్లు దానిలో తెలుపబడినది.

బస్సురూట్ల జాతీయమునకు సంబంధించిన యీ కింది సమాచారము నివేదికలో యివ్వబడినది.

1961-62 లో గుంటూరు జిల్లా, 1962-63 లో నెల్లూరు, చిత్తూరు జిల్లాలు, 1963-64 లో కడప, కర్నూలు జిల్లాలు, 1965-66 లో విశాఖపట్నము, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన బస్సు రూట్లు జాతీయము చేయబడుతాయి.

ఆర్.టి.సి.కి ఖర్చు అయిన మొత్తముల వివరాలు యివి.

1959-60 లో రూ. 369.83లక్షలు 1960-61 లో అయిన అదనపు ఖర్చు రూ. 257.25 లక్షలు కలుపుకొని 1961 మార్చి 31 వరకు ఖర్చు అయిన మొత్తము రూ. 627.18 లక్షలు ఆదాయము వివరాయి యివి:- 1959 జనవరి 11 నుంచి అదే సంవత్సరము మార్చి 31 వరకు రూ. 67458 లు ఆదాయము వచ్చింది రూ. 54,891లు ఖర్చు అయినవి. 1958-59 లో రూ. 78,760 లు ఆదాయము రాగా రూ. 6-8592లువ్యయమయ్యాయి. 1959-60 లో రూ. 102284 లు ఆదాయం రాగా రూ. 92,991 ఖర్చు అయింది. 1960-61 లో ఆదాయ వ్యయాలు రూ. 1,39,294లు, రూ. 1,88,3 4లు వున్నాయి. దీనిదృష్ట్యా గడచిన యీ రెండేళ్లలో ఆర్.టి.సి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరముగా వున్నట్లు సంస్థ నివేదికవల్ల తెలుస్తున్నది.

మేడ్‌చల్ మునిసిపల్ ఎన్నికల ఫలితాలు

సికింద్రాబాద్, డిసెం 7

డిసెంబర్ 4న సికింద్రాబాదుకు 12 మైళ్ళ దూరములో నున్న మేడ్‌చల్ టౌన్ మునిసిపాలిటీ ఎన్నికలు జరిగినవి. 10 వార్డులలో జరిగిన ఎన్నికలు స్థానిక తహశీల్దార్ శ్రీ డి. లక్ష్మణ్ రావు రిటర్నింగ్ ఆఫీసరుగా నిర్వహించారు. జిల్లాపంచాయత్ ఆఫీసర్ శ్రీ ప్రసాదరావు పోలింగ్ స్టేషనుల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు మునిసిపల్ కౌన్సిలర్లుగా శ్రీ యల్. జగదీశ్వరయ్య, శ్రీ కేదారి, శ్రీ పి. పరమేశ్వర్, శ్రీ యస్. రాజలింగం, శ్రీ మల్లేశం, శ్రీ కె. నరసింహా, శ్రీ డి. నరసింహారావు, శ్రీ డి. శ్రీనివాసులు ఎన్నుకొనబడ్డారు. మునిసిపల్ చైర్‌మన్‌గా నున్న శ్రీ నారాయణ రెడ్డి ఓడి పోయినారు. సుమారు 75 శాతము ఓట్లు పోలయినవని తెలియుచున్నది.

మధ్యప్రదేశ్‌లోని గోండులు, భిల్లులు

సైన్యంలోచేరి దేశరక్షణకు పూనుకొన సంసిద్ధత

భోపాల్, డిసెం 7

మధ్యప్రదేశ్‌లోని గోండులు, భిల్లులలాంటి గిరిజనులు వేలసంఖ్యలో సైన్యములోచేరి మాతృదేశ రక్షణకై పోరాడసిద్ధంగా ఉన్నారని అందువల్ల వీరిని సైన్యములో రిక్రూట్ చేసుకోవడానికి ఏర్పాట్లుచేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని మధ్యప్రదేశ్ గిరిజనుల సలహాసమితి కోరింది.

ఈ సమితి గోండులు, భిల్లులు వీర జాతివారని వీరిలో ధైర్యసాహసాలకు కొదువలేదని ఒక తీర్మానములో సూచించింది.

జాతీయ రక్షణ నిధికి ఇతోధిక విరాళాలు

హైదరాబాద్, డిసెం 7

డిసెంబర్ 1వతేదీన హైదరాబాదు, నారాయణగూడలోని బాలికల బహుళార్థసాధక హయ్యర్ సెకండరీ పాఠశాల వార్షికోత్సవసభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ గవర్నరుకు రూ. 151లను, పాఠశాల విద్యార్థినులు జాతీయ రక్షణనిధికి విరాళముగా సమర్పించారు. పాఠశాలవిద్యార్థిని కుమారి ఎ. వి. శశికళ ఒకబంగారుఉంగరాన్ని రూ. 8ల రొక్కాన్ని విరాళముగా యిచ్చారు. కుమారి కనకదుర్గ ఒక బంగారు ఉంగరాన్ని, కుమారి ఉమాదేవి బంగారు ఉంగరాన్ని జాతీయ రక్షణనిధికియిచ్చారు. డోన్ లోస్కూల్ కిండర్ గార్డెన్ పాఠశాల వార్షికోత్సవ సందర్భముగా డిసెంబర్ 2వ తేదీన పాఠశాలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు పాఠశాల విద్యార్థులు రూ. 109లను జాతీయ రక్షణ నిధికి విరాళముగా ఇచ్చారు. కృష్ణాజిల్లా జగ్గయ్యపేట లారీ పనివారలు జాతీయ రక్షణనిధికి విరాళముగా రూ-341లను గవర్నర్‌కు సమర్పించారు. 1962డిసెంబర్ 8వతేదీన "బ్లిస్ ల్యాండ్స్"లో ముఖ్యమంత్రికి దిగువ విరాళాలు అందాయి. శ్రీ పైడి లక్ష్మయ్య, హైదరాబాదు రూ.58,00, పెన్సిడెంటు, అంధ్రయిరింగ్ సంఘము, హైదరాబాదు రూ.118,00 కోటలొమ్ములి ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు రూ. 578,80 భట్ల పెనుమర్తి యస్. వి. యస్.జి. సి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా సిబ్బంది, విద్యార్థులు రూ-100,00, శ్రీమతికడగుంముద్దమ్మ చారల జయపురం రూ. 80:00,కృష్ణా సిమెంటు పనివారలు, లారీ పరిపాలకార్యాలయం పనివారలు గుంటూరు రూ- 35.00, కెలిమెనేడు జి. వి. ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థి సంఘము రూ. 45.00, శ్రీ కె. ఆర్. సూర్యనారాయణరెడ్డి, హిందుపురం రూ-251,00, విజయవాడలోని ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు పక్కులు, సిబ్బంది రూ-235.95.

డిసెంబర్ 4వ తేదీన "బ్లిస్ లాండ్స్"లో ముఖ్యమంత్రికి దిగువ విరాళాలు అందాయి.

శ్రీ కె. వెంకటేశ్వర్లు, అయినపురం రూ1.00, సికింద్రాబాదులోని సిమెంటుమార్కెటింగ్ కంపెనీ సిబ్బంది రూ-251.17, హైదరాబాదు, దోమలగూడెం, చిక్కడ్‌పల్లిలోని ఆంధ్ర విద్యాలయ ఉన్నతపాఠశాలల విద్యార్థులు. సిబ్బంది రూ100 .00, శ్రీ పి. శ్రీరామమూర్తి ఏలూరు రూ18.00.

1962 డిసెంబరు 2, 8 తేదీలలో రూ871.00లు, డిసెంబరు 1వ తేదీన రూ 227.00లుజాతీయరక్షణనిధికివిరాళముగా కృష్ణా కలెక్టరుకు అందాయి.

డిసెంబరు 1వ తేదీ సాయంత్రము వరంగల్లులో జరిగిన బహిరంగ సభలో జిల్లా రక్షణ కమిటీ తరపున వరంగల్లు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ఐ.ఎ.యస్. జాతీయ రక్షణనిధికి గాను రూ- 1,57వేలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డికి సమర్పించారు. వరంగల్లులోని ప్రాంతీయ యాత్రిక సమాచారకేంద్రము, సిబ్బంది రూ28.05లను జాతీయరక్షణ నిధికి విరాళముగా ఇచ్చారు.

ఒకలక్ష నిధి సేకరణకు దేవరకదిర సమితి నిర్ణయం

మహబూబ్‌నగర్, డిసెం 7

దేవరకదిర పంచాయత్ సమితి సర్వసభ్యసమావేశము సమితి అధ్యక్షుడు శ్రీ కె.కె. రెడ్డి అధ్యక్షతన గత ఆదివారము జరిగింది.

శ్రీ కె.కె. రెడ్డి యీ సందర్భంగా ఉపన్యసిస్తూ తర్వలో బ్లాకు రక్షణ కమిటీ యేర్పాటుజేయబడునని తెలిపారు. దేవరకదిర బ్లాకు నుండి ఒక లక్ష రూపాయలను రక్షణనిధికి సేకరించాల్సియుండని ఆయన చెప్పారు. సమితి సభ్యులు తమ సిట్టింగ్ ఫీమును నిధికి విరాళముగా యిచ్చారు.

శ్రీమతి రమణమ్మ యీ సమావేశములోనే ప్రమాణము స్వీకరించింది.

సూక్ష్మక్రిములను నిరోధించే దారం

లెనిన్‌గ్రాడ్, డిసెం 7

సూక్ష్మక్రిములను నిరోధించే లెటెక్స్ అనే కృత్రిమదారం లెనిన్‌గ్రాడ్ జవుళి పరిశోధనా సంస్థలో రూపొందించబడింది.

శస్త్రచికిత్సలో గాయాలకు కుట్లు కుట్టడానికి దీనిని స్టెరిలైజ్‌చేయకుండా వాడవచ్చును. అలాగే దీనితో డ్రెస్సింగ్ వస్తువులు తయారు చేయవచ్చును. ఈదారంతోచేసిన మేజోళ్ళు తొడుక్కుంటే అవి సూక్ష్మక్రిములవల్ల వ్యాధులు రాకుండా పాదాలను కాపాడుతాయి.

ఈ దారం సూక్ష్మక్రిములను చంపివేస్తుంది ఎందుకంటే సూక్ష్మక్రిములను చంపే రసాయనిక పదార్థాలతో యిది తయారవుతుంది.

తెలుగు, ఇంగ్లీషు, ఇతర భారతీయ భాషలలో వెలువడే

సచిత్ర పక్ష పత్రిక

సోవియట్ భూమి ని

1962 డిసెంబర్ 1 నుండి 1963 జనవరి 31 లోగా

తగ్గింపు రేట్లతో చందాకట్టి తెప్పించుకోండి

తగ్గింపు రేట్లు

	ఏడాదికి	రెండేళ్ళకు	మూడేళ్ళకు
భారతీయ, పేపాలి భాషల పత్రికలకు	రు. 4.00	రు. 7.00	రు. 10.00
ఇంగ్లీషు పత్రికకు	రు. 5.00	రు. 9.00	రు. 18.00

క్యాలండర్ కానుక

ప్రతి చందా దారుడికి ఏడు పేజీల రంగు రంగుల క్యాలండర్ కానుక. క్యాలండర్ ప్రతి పుట మీద ఒక సోవియట్ రిపబ్లిక్ జాతీయ సుందర దృశ్యం.

మా స్థానిక ప్రతినిధివద్ద ఆ కానుక క్యాలండర్ చూడండి

చందా మా స్థానిక ప్రతినిధికి చెల్లించిగాని నేరుగా మాకు గానీ పంపవచ్చు!

భారత దేశంలోని సోవియట్ రాయబార కార్యాలయ సమాచారశాఖ: 25 తారాశంకరోడ్డు, న్యూఢిల్లీ-1.

లేక

"సోవియట్ భూమి" చందా స్వీకరణ కార్యాలయము 13 గులాం ముర్తూజా వీధి: ఎల్లిస్‌రోడ్డు, మద్రాసు-3.

10వ సంయుక్తవారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

కర్తృకుడు : వి. మధుసూదనరావు

సంగీతం: ఘంటసాల

కమల్ - హైదరాబాద్

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు : 2-30, 6-00, 9-30.

—యునైటెడ్ ఇండియా రిలీజ్.

12 వ వారం:

పద్మశ్రీ వారి:

సిరిసంపదలు

తా: వాగేశ్వరరావు. సావిత్రి. రేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం.

రాహత్ మహల్ ముషీరాబాద్

రీగల్ హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—యునైటెడ్ ఇండియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఉత్తమ చిత్రమని విశేషగ్రీవముగా పొగడబడు చున్నది.

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్

భార్యాభర్తలు

దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా: ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, పద్మనాభం, గిరిజ,

దిల్‌షాద్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—నవయుగ

5వ సంయుక్త వారం!

విక్రమ్ ప్రొడక్షన్స్:

ఆశాజీవులు

తా: రమణమూర్తి, రేలంగి, రమణారెడ్డి, రాజశ్రీ, గిరిజ:

దర్శకత్వం:బి.ఎస్.రంగా సంగీతం: విశ్వనాథం & రామమూర్తి

దీపక్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, మరియు 9-30.

—నవయుగ.

8వ సంయుక్త వారం!

విశాల్ ప్రొడక్షన్స్ వారి:

మదనకామరాజు కథ

(తెలుగు)

తా: శాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, బాలాజీ, అనూరాధ

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-30, 9-30

8వ వారం శ్రీరామ-వరంగల్.

మరియు శ్రీ ప్రభాత్-నిజామాబాద్

పూర్ణా పిక్చర్స్ విడుదల.

డెట్‌లో ఉతికిన బట్టలందు మనోనిబ్బరం

ఈ ఆధునిక మహాదయం మనో నిబ్బరానికి కారణం డెట్‌లో స్వచ్ఛంగా ఉతుకబడిన, వారి దుస్తులే. ఈ శుభ్రతగలిగించినది, డెట్. ఒక సింథెటిక్ డిటర్జెంట్. దీనిలో అష్టలక్ష్మి శుభ్రంగాను, కాంతిగాను వుంచే ఆక్టివేటర్ బ్రైటెనర్ గలదు.

డెట్ మంచి నీళ్లలోను, ఉప్పు నీళ్లలోను సమృద్ధిగా నురుగును గలిగించి వివిధరకముల బట్టలను — మాలువి, పట్టువి, రెయాన్‌లు, ఉన్నివి — తెలుపుపైనా, రంగుపైనా, సురక్షితంగాను, శుభ్రంగాను ఉతుకు తుంది.

డెట్ అతి శుభ్రంగాను, అతి కాంతిగాను, ఉతుకుతుంది.

డెట్ లో ఉతికిన బట్టల పట్ల మీరు గర్వింతురు,

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి-1.

Swastik Oil Mills Ltd, Bombay 31

Bulgi SOM-4

నేటి రాత్రి
ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.
పద్మినీ పిక్చర్స్ (మద్రాసు)
సమర్పించు:
దిల్ తేరా దీవాన

నిర్మాత, దర్శకుడు:
బి. ఆర్. పంతులు.
సంగీతం:
శంకర్ జైకిషన్.
తా॥ షమ్మీకపూర్, మాలాసిన్హా, మహమూద్, సుశాంత్, ప్రాణ్, ఓంప్రకాష్.
జమ్ ఆబ్
(వర్కండిషన్డు) హైదరాబాద్
అలంకార్
నికింద్రాబాద్
రెండు థియేటర్లలోను
నేడు, రేపు 4 ఆటలు:
12-00, 3-15, 6-30, 9-30.
ఆటల సమయములలో
అడ్వాన్సు బుకింగ్.

అస్సాంలో ప్రశాంత జీవనం
శ్రీ దామోదరం సంజీవయ్య రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఈమధ్య ఆకాశవాణి ఢిల్లీ కేంద్రము నుండి ప్రసంగిస్తూ "లేక్‌పూర్ లో వారు కన్పించిన పరిస్థితి మూలముగా ప్రజలలో వారుగల విశ్వాసం ధ్రువపడింది" అన్నారు.

శ్రీ సంజీవయ్య ఈశాన్య సరిహద్దు ఏజన్సీ, అస్సాములలోని అగ్రపాంతాలలో ఒకవారము రోజులపాటు పర్యటించి వచ్చారు. ఆయన ఈవారము రోజులలోనూ ఇతర అనేక ప్రదేశాలతోపాటు ఉత్తరలక్ష్మీపూర్, తుంగళ దాయ్, తేజపూర్, మిసిమారి ఇంకా ముందున్న సరిహద్దు ప్రాంతాలను సందర్శించి వచ్చారు. ఆయన తనపర్యటనలో అస్సాము గవర్నరు ముఖ్యమంత్రి ఇతర మంత్రులు కాంగ్రెసు పెద్దలు యువజన సేవాదళ వాలంటీర్లు సంఘసేవకులు ప్రముఖుల పాధారణ సైనికులను కలుసుకొన్నారు.

ఆయన తన రేడియో ప్రసంగము కొనసాగిస్తూ ఇలా అన్నారు. ఎటువంటి శత్రుచర్యలూ మూలముగా అయినా ప్రజలలో కొంత ఆందోళన కలిగి తీరుతుంది. అది ఒక వేళ మన పక్షాన మనకు అనుకూలముగా జరిగినప్పటికీ కూడా ప్రజాజీవితము కొంత అస్తవ్యస్తం కాకతప్పదు. అందువల్ల వేఫా, అస్సాములలో జరిగింది అసహజముగా కన్పించడములేదు. ఇటువంటివి యుద్ధకాలములో మాత్రమే సంభవిస్తాయి. గత ప్రపంచ యుద్ధ సమయములో ఇటువంటివి జరిగాయి. స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత ఇటువంటి పరిస్థితి ఏర్పడడము ఇదే మొట్టమొదటిసారి. అందువల్లనే ప్రజలలో ఆలజడి కొంచెం ఎక్కువగా కన్పించింది. అనుభవము మనకు కొన్నిగుణపాఠాలు నేర్పుతుంది.

లేక్‌పూర్ లో రకరకాల మనుష్యులు కన్పిస్తారు. అనేక జాతులకు, రంగులకు చెందిన స్త్రీ పురుషులు నివసిస్తూ ఉండడముచేత దేశంలో ఇంకే ఇతర పట్టణములో కన్పించని వైవిధ్యము ఇక్కడ కన్పిస్తుంది. దీన్ని మనం సరిహద్దు పట్టణము అని వ్యవహరించవచ్చును. ఇంత వైవిధ్యంకల ఈపట్టణములో ఇంత స్వల్పకాలములో తిరిగి ప్రశాంతత ఏర్పడింది అంటే ఈపట్టణ ప్రజల శాంతి ప్రియత్వము బుజువు అవుతున్నది. వైవాచారుసేలా కనుమదాటేసి, లోందిలావరకూ వచ్చిన సమయములో ప్రజలు ఆవేశాలకూ ఆందోళనలకూ లోనుకావడంసహజం. కాని ఆ పరిస్థితి కేవలము తాత్కాలికముగా ఉండి మళ్ళీ ఇప్పుడు వెంటనే మామూలు పరిస్థితి ఏర్పడినందుకు నాకు సంతోషముగా ఉన్నది.

వాస్తవానికి ప్రభుత్వ ఉత్తర్వులు సమసరించే ప్రజలు లేక్ పూర్ ఖాళీచేసి వెళ్ళారు. రెండు రోజులలో పట్టణము విడిచి వెళ్ళిన ప్రజలందరూ తమ స్థానాలకు తిరిగి వచ్చేశారు. దుకాణాలు హోటళ్ళు అభిరక్షి సినిమాహాళ్ళు తిరిగి తెరిచారు. తిరిగి ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. ఇవన్నీ మన సైన్యము తిరిగి శత్రువులను ఎదుర్కొని పరిహద్దులను కాపాడగలదనీ, పౌర పరిపాలన మరల నెలకొల్పబడిందనీ, లేక్ పూర్ లో పూర్వములాగానే భద్రత ఏర్పడిందనీ ప్రజలలో తిరిగి కుదురుకొన్న విశ్వాసానికి నిదర్శనాలు.

అస్సాములోని ఇతర పట్టణాలలోని ప్రజల నైతిక శక్తిని గురించి ప్రస్తావించి ఈశాన్య సరిహద్దు ప్రాంతములోనూ, అస్సాములోను ప్రజల నైతిక శక్తి బలపడినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ ప్రాంతాలలో కరణార్థులకు సహాయము చేస్తున్న పౌర సిబ్బందినీ, ధర్మసంస్థలకు తన అభినందనలు తెలియజేశారు.

ఆయన ప్రసంగములో సైనికోద్యోగుల ధైర్యసాహసాలను, శత్రువులను వేళము సరిహద్దులనుంచి వెళ్ళగొట్టడానికి వారి దృఢ సంకల్పాన్ని కొనియాడారు.

విశ్వ విద్యాలయ గ్రాంట్ల సంఘం సభ్యుడుగా శ్రీ వి. టి. దెహేజియా

న్యూఢిల్లీ, డిసెం 7

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ రివెన్యూ, ఖర్చులశాఖ కార్యదర్శి శ్రీ వి. టి. దెహేజియా విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘము సభ్యుడుగా ఆ పదవికి రాజీనామా యిచ్చిన శ్రీ యస్. భూతలింగం స్థానంలో భారత ప్రభుత్వము నియమించినట్లు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

కమ్యూనిస్టుపార్టీ కిరాణా (స్వ.వి)

ఖమ్మం, డిసెం 7

ఖమ్మంతాలూకా మంగాపురిపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ నెల్లూరికూళయ్య కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శికి లేఖ వ్రాశారు.

కిరసనాయి బుధర విక్రయం
క్రమబద్ధంచేస్తూ ఒరిస్సా ప్రభుత్వ ఉత్తర్వు

భువనేశ్వర్, డిసెం 7

అత్యవసర సరుకుల చట్టం మూడవ సెక్షను అనుసరించి ఒరిస్సా ప్రభుత్వం కిరసనాయిలు ధరలను నిలువచేయడాన్ని పంపకాన్ని క్రమబద్ధంచేస్తూ ఒక ఉత్తర్వును జారీచేసింది. ఈ ఉత్తర్వును అనుసరించి కిరసనాయిలు టోకు వ్యాపారస్తులు లైసెన్సులపొంది ఉండాలి. చిల్లర దుకాణదారులు కిరసనాయిలు ధరలవానిపెట్టి వినిమయదార్లకు దర్శిస్తూఉండాలి.

జగిత్యాలలో జాతీయ రక్షణనిధికి విరాళాల సేకరణ

జగిత్యాల, డిసెంబర్ 7

జగిత్యాల పంచాయతీ సమితి మరియు నగర పాలక సంఘ సభ్యుల సంయుక్త సమావేశం ఈమధ్య స్థానిక క్లబ్‌లో కరీంనగరము జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సెక్రటరీ శ్రీ కె. కొక్కారావు కరీంనగరము జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ విజయరంగారావు, వైస్ చైర్మన్ శ్రీ లక్ష్మీనరసింహారావు మాజీ యం. పి. శ్రీ యం. శ్రీరంగారావు శాసనసభ్యులు శ్రీ ఎ. నారాయణరెడ్డి, కె. లక్ష్మణ్ బాబు మొదలగువారు చైనా దురాక్రమణ గురించి వివరించుతు చైనా దుర్మార్గులను సరిహద్దునుండి తరుముటకు సర్వత్యాగాలు చేయవలసినదిగా కోరుతు జాతీయ రక్షణనిధికి ప్రతివారుతోడ్పడవలసినదిగా కోరిరి.

సమావేశములో కలెక్టరుగారి అపీలును పురస్కరించుకొని ఈదిగువ వారు తమచేతివ్రేళ్ళకు ఉన్నబంగారు ఉంగరములు రక్షణనిధికి సమర్పించిరి.

శ్రీయుతులు హరి హంపచేల్, హరికిషన్ పచేల్, మాజీయం.యల్. ఏ మోహన్ రెడ్డి, యస్. రాజేశ్వర్ రావు, ఎక్సైజు ఇనస్పెక్టరు వెంకట రామరెడ్డి, సూపర్ వైజర్ వెంకట హరి.

నగదు రూపకముగా విరాళములు ఇచ్చినవారు: శ్రీయుతులు చెన్నయ్య శేటు రూ. 110, అంత్రగాము ధర్మారావు రూ. 100, ఏ. రామాకాంతము రూ. 50, కె. లక్ష్మణ్ బాబు రూ. 25 మ్యాసవీరయ్య రూ. 10.

శ్రీ యుతులు కొత్తశంకరయ్య మరియు దారం వీరమల్లయ్య అండ్ సన్స్‌గార్లు ఒక సంవత్సరంపాటు ప్రతి నెల ఒకవంద రూపాయలు ఇచ్చుటకు శ్రీ కానం శివరాజగుప్తగారు సరిహద్దు పోరాటము ముగిసేవరకు ప్రతి నెల రూ. 5 ఇచ్చుటకు వాగ్దానము చేసిరి. జవాహర్ టాకీస్ యజమానివర్గము రెండు ఆటలకు వచ్చు ఆదాయము నిక్షణనిధికి ఇచ్చుటకు వాగ్దానము చేసిరి. వీరు ఇంతకు క్రితం ఇదే మాదిరిగా రూ. 1251 ఇచ్చినారు. స్థానిక మార్కెటింగ్ సహకార సంస్థవారు తమ ఆదాయములనుండి రూ. 8001 చెక్ ఆసంస్థ అధ్యక్షులు శ్రీ కె. లక్ష్మీ నరసింహారావు కలెక్టరుగారికి సమర్పించిరి.

అంగోలా పరిస్థితుల విచారణ

న్యూయార్క్, డిసెం 7

అంగోలాలో యథార్థపరిస్థితుల గ్రహించడానికి ఐక్యరాజ్య సమితి ప్రతినిధిని అనుమతింప పోర్చుగల్ ప్రభుత్వము అంగీకరించింది. అంగోలాకు వెళ్ళడానికై అంతర్జాతీయ ప్రఖ్యాతిగల వ్యక్తిని ఎంపిక చేయడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి.

మెసర్స్ కళ్వి సూర్యనారాయణ కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్
ఫోన్ నెం 4412
హైదరాబాద్, డిసెం 7
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)	
పాలకూలు బియ్యం	45-00 57-00
గుజ్జలు	49-00 59.50
నెం. 19 నెంబర్లు	45-00 58-00
దొడ్డుబియ్యం	49-00 48-00
జవంగి	41-50 48-00
వానకరాంలు	48-00 49-00
జంగారుకిగెలు	63-00 64-00
గొట్టెబియ్యం	38-00 41-00
24 నెంబర్లు	63-00 65-00
ఎన్. టి. ఆర్. బియ్యం	60-00 61.50
పాండ్లు	60-00 67-00
వరంగల్ పాండ్లు	69-00 78-00
కుసుమబియ్యం	57-00 58-00
పట్టుజొన్నలు	81-00 84-00
చట్టిజొన్నలు	38-00 42.00
తెల్లజొన్నలు	5 -00 57-00
పసుపు	172-00 175-00
దొల్లిగడ్డ	95-00 105-00
తెల్లనువ్వులు	80-00 100-00
ఆముదాలు	58-00 58-00
ధనియాలు	45-00 58-00
కుసుమలు	65-00 68-00
ఇలాతిపల్కు పంకి	88-00 92-00
ఇలాతిపల్కు చిన్నది	68-00 68-00
జన్‌సిగోధుమలు	64-00 70-00
కందులు పెద్దవి	51-00 54 00
కందులు చిన్నవి	46-00 50-00
మినుములు	59-00 64-50
సెనగలు	44-00 46-00
పెసలు	44-00 45-50
ఉలవలు	81-00 82-00
బెల్లం	48-00 54-00
మిరపకాయలు	28 -00 270-00
చింతపండు	55-00 92-00
వుల్లిగడ్డ	28 00 89-00
కర్‌బిక గోధుమలు	48-00 58-00
పత్తిగింజలు	39-00 40-00
కందిపప్పు పెద్దది	70-00 72-00
కందిపప్పుచిన్నది	66-00 68-00
పెసరపప్పు	49-00 56-00
మినుపపప్పు	66-00 69-00
పెసరపప్పు	62-00 64-00
పప్పుకూనె 10కిలోలు	15-88 13-00
కల్నిపిండి	25-00 25-12

ఈ ప్రకారము యీ రోజుఅయిన ధరలు వ్రాయించినాము గిట్టనవరుకు ఐ పంపవచ్చును తెప్పించుకోవచ్చును

వెండి బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారి చంద్రయ్య
ఫోన్ నెంబర్ - 4890
హైదరాబాద్, డిసెం 7

బంగారము	102-75
ఆభరణ చిపి	103 00
పసరను	78-00
వెండి [1.కిలో]	194-00
చిల్లర 10 గ్రాములు	2-00

హైదరాబాద్‌కు యాత్రికశాఖ ముఖ్యాధికారి రాక

హైదరాబాదు, డిసెం 7

భారతప్రభుత్వ యాత్రికశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎస్. విజ్ హైదరాబాద్‌లో మూడురోజుల పర్యటనకై నేడువస్తున్నారు. ఆయనరాజధానిలో వున్నపుడు యాత్రలు, వర్తకము, యాత్రికాభివృద్ధి సంబంధించిన అధికారులు, అధికారులతో పాటుగా న్యాయ, సమాచారశాఖల మంత్రిని కూడ కలుసుకొని చర్చలు జరుపుతారు. ఆయనవాగార్జునసాగర్ను, ఆంధ్రరాజధానిలోగల సాలార్ జంగ్ మ్యూజియం, ఇంకాఇతరయాత్రిక స్థలాలను కూడా సందర్శిస్తారు

సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీసు

నం. 56/13/1962/ కేటరింగ్/ సికింద్రాబాద్-కాజీపేట/40.

1-1-1963నుండి మూడు నెలల వరకూ సికింద్రాబాద్ లో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కార్ సర్వీసుకు (దాదాపు కంట్రాక్టు విలువ రు. 2500), కాజీపేటలోని డిపార్టుమెంటల్ కేటరింగ్ యూనిట్‌కు (దాదాపు కంట్రాక్టు విలువ రు. 2500) ఉల్లిపాయలు, ఆలుగడ్డలు నవ్వలు జేసేందుకు పేర్వేరుగా నిర్ణీత ఫారాలపై టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ ఫారాలు సికింద్రాబాద్‌లోని డివిజనల్ మూవరింటెండెంట్ (కేటరింగ్) నుండి స్వయంగాగాని పోస్టుద్వారాగాని రు. 2 చెల్లించి పొందవచ్చును.

టెండర్లు సీలుచేయబడిన కవరులో నమూనాలతో పాటు పంపబడాలి. 1962డిసెంబరు 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్లు స్వీకరించబడి అదేరోజు 3-15కు విప్పబడుతాయి.

దేశ పారిశ్రామికీకరణ కొనసాగుతుందని నెహ్రూ విపులీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

ఇండియా- చైనా సరిహద్దు వివాదమువల్ల మూడవ ప్రణాళికలోని ప్రధానాంశాలపై ప్రభావము పడినా దేశపారిశ్రామికీకరణ కొనసాగగలదని ప్రధాని నెహ్రూ ఇచ్చట నేడు స్పష్టము చేశారు.

ఫ్రెంచి టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ వ్యవసాయ పరిశ్రమలు విద్యుచ్ఛక్తి అభివృద్ధిపై ఈ సరిహద్దు వివాదంవల్ల ప్రభావం పడిందని అన్నారు. యుద్ధకృషికి ఈ రంగాలలో అభివృద్ధి ఉత్పత్తిని పెంచడం తప్పనిసరి అని మూడవ ప్రణాళికలో కొన్ని మార్పులు అవసరమైనా మొత్తం మీద పారిశ్రామికీకరణ యథాప్రకారం కొనసాగగలదని తెలిపారు. చైనాయుద్ధం దీర్ఘకాలం కొనసాగగలదని మీరు ఎందుకుభావిస్తున్నారు? అన్న ప్రశ్నకు అవును ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగగలదో తెలియదు అందువల్ల ప్రజలు దీర్ఘకాల పోరాటానికే సిద్ధమై యుండాలని తెలిపారు.

ఆయుధసహాయాన్ని స్వీకరించడం భారత తటస్థ విధానానికి వ్యతిరేకం కాదా? అన్న ప్రశ్నకు తాము ఆ విధంగా అనుకోవడంలేదని భారత వైదేశిక విధానం తటస్థమైనదైనా ఉత్పన్నమైన పరిస్థితులు వివిధదేశాలు గుర్తించాయి కావున అని తోడ్పడుతున్నాయని వివరించారు. భారత దేశానికి తోడ్పడేదేశాలుగూడా ఆయుధ సహాయంవల్ల తటస్థవిధానం ప్రభావితం కాదని భావిస్తున్నాయని సోవియట్‌రష్యా తన స్నేహాన్ని కొనసాగిస్తూనే ఉన్నదని ప్రధానితెలిపారు.

"మేము యుద్ధంలో తగుల్కొని ఉన్నమాటనిజమే. దానిదీన్ని ప్రపంచ యుద్ధంగా విస్తరింపచేయాలని మేము కోరడంలేదు." అని ప్రధాని స్పష్టం చేశారు.

ఇంతకుపూర్వమైతేనేం ఇప్పుడైతేనేం ఫ్రెంచి ప్రభుత్వము ప్రజలు ఇస్తున్న సహాయానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఉభయదేశాల స్నేహం కొనసాగగలదని ఇరుదేశాలు పెంపొందగలదని ప్రధాని ఆశించారు.

—...

(మొదటిపేజీతరువాయి)

1950-51సంవత్సరాలకు సంబంధించిన బ్యాంకు లోన్ లెడ్జెర్లు, బాండ్ రిజిష్టర్లు గల్లంతు అయినవనీ ఆర్థిక మంత్రి తెలుపుతూ డిప్యూటీ రిజిస్ట్రారు పంపిన నివేదిక సహకార సంస్థల రిజిస్ట్రారుచే పరిశీలించబడుచున్నదని ఆర్థికమంత్రి వెల్లడించారు.

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలో పెద్దవాగుప్రాజెక్టుకు 20లక్షలు ఖర్చయ్యేట్లు తేలిందనీ దానివల్ల 1225ఎకరాలకు మాత్రమే లాభము కలిగి రాబడి 0.80 శాతము మాత్రమే ఉండగలదు కాబట్టి ప్రయోజనము శూన్యమని భావించి ఆ ప్రాజెక్టు నిర్మాణం వదిలివేయబడిందని ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మరోప్రశ్నకు జవాబిచ్చారు.

హైదరాబాదు-విజయవాడ-విశాఖపట్నం రూటు నడుపుతున్నందుకు ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషను వారికి రాష్ట్రప్రభుత్వము ఏమియినా సబ్సిడీ ఇవ్వాల్సింది లేనిది ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కమ్యూనికేషన్ల మంత్రి మీర్జాహ్మదఖాన్ తెలియాము.

మౌలాలీవద్ద నిర్వహింపబడుతున్న బహిరంగశైల్లో దీర్ఘకాల శిక్షణనుభవిస్తున్న ఖయిదీలు 56మంది ఉన్నారనీ ఇది విజయవంతముగా నడుస్తున్నదనుభవముపై ఇట్టిదే మరొకటి నాగార్జునసాగర్ వద్ద జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రారంభించనున్నదనీ ఒక ప్రశ్నకు న్యాయమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు తెలియజేశారు.

అసెంబ్లీ చర్చ

నేడు అసెంబ్లీలో అదనపు కిస్తు చట్టంలో సవరణ బిల్లుపై సంపూర్ణముగా చర్చజరిగింది. రెవెన్యూ మంత్రి బదులు ఆర్థిక మంత్రి యీ బిల్లు నేడు ప్రతిపాదించారు. అసలు యీ చట్టాన్నే యీ అవాంతర పరిస్థితిలో వాయిదావేయాలంటూ శ్రీ కె.వి. నారాయణరెడ్డి తెచ్చిన ప్రతిపాదనను స్పీకర్ త్రోసివేశారు.

—

హైదరాబాద్, డిసెం 7

గత అక్టోబర్ నెలలో సమాచార, పౌర సంబంధాలశాఖ నిర్వహించిన ప్రచార కార్యక్రమాలను 1,88,810 మంది తిలకించారు. 102 సినిమా ప్రదర్శనలను 71460 మంది, 12 ప్రదర్శనలను 14,800 మంది, 111 నాటక పాటల కార్యక్రమాలను 81710 మంది తిలకించారు. ఈ కార్యక్రమాలను జిల్లా పౌరసంబంధాల శాఖాధికారులు యేర్పాటుచేశారు. వారిదే ఏర్పాటు చేయబడిన 91 బహిరంగ సమావేశాలకు 21,150 మంది హాజరయ్యారు.

లతా మంగేష్కర్
మరియు
ఆశాభోస్లే
మీర్జాగాలిబ్ గజల్స్
మరియు ప్రఖ్యాత పాటలతో మిమ్ముల తన్మయుల చేయుదురు.

జాతీయ రక్షణనిధి సహాయార్థం
నిజాంకాలేజీ గ్రౌండ్స్‌లో (రంగుల పామియానాక్రింద)
9-12-1962 సా॥ 6-30 గం॥
ఆర్థికశాఖామాత్యులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిచే ప్రారంభోత్సవంజరుపబడును.

సౌండ్‌సిస్టమ్: ఫేమస్ ఫిలిమ్ సౌండ్ రికార్డిస్ట్ "మీ నూరక త్రక్"

అడ్వాన్స్ రిజర్వేషన్: రు. 25/- రు. 15/- రు. 10/-
రు. 5/- 3/- టికెట్లు నిజాంకాలేజి గ్రౌండ్ పెవిలియన్ వద్ద లభించును.
రు. 5/- 2/- తరగతులలో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు.
మెయిన్ ఆఫీసు: యునైటెడ్ పేర్స్ అండ్ సర్వీసు (హైదరాబాద్) కం. నిజాం సుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్, ఫతేమైదాన్ రోడ్ ఫోన్ నెం. 88498.

గమనిక: హైదరాబాద్‌లో 9-12-62 తేదీన మంగేష్కర్ల ప్రోగ్రామ్ ఒకేరోజున మాత్రమే ఉండును.

కాకాపోర
* మోడరన్ బేకర్స్ *
ముఖ్య కార్యాలయము వై. యం. సి. ఏ. ఎదుట
విక్రయ కేంద్రము, మరియు కాఫీన నారాయణగూడ.
శాఖ: సుల్తాను బజారు.
కాకాపోర పదార్థముల నిర్మాణంలో మంచి దీర్ఘానుభవముగల వారిచే మరియు అగ్రగాయకులచే ఈ సమయములో ప్రజల సేవ చేయుటకు
ఆదివారము 9-12-62 నుండి తెరువబడుచున్నది
ఆంధ్రప్రదేశమందు వైజ్ఞానిక శాస్త్రీయ పద్ధతితో మంచి రుచి మరియు పరిశుభ్రమైన కేంద్రము.
గమనిక: మొదటివారం అమ్మకంలో 10% జాతీయ రక్షణ నిధి విరాళమివ్వబడును.
మరల ప్రకటించేవరకు స్థానిక జవానులు, ఎన్. సి. సి., ఎ. సి. సి. (A.A) క్యాడెట్స్‌కు 10% తగ్గింపు.

సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీస్

ఈ దిగువ పేర్కొనబడిన పనికిగాను నిర్ణీత ఫారములపై టెండర్లు 27-12-1962 మధ్యాహ్నం 1 గంటవరకూ స్వీకరించబడును.

పని వివరాలు	అంచనాఖర్చు	డిపాజిట్ మొత్తం
లాలాగూడాలో సర్కిల్ వార్డు (ప్రథమదశ)లోనవో 150 పడకలుగల కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం.	రు. 2,56,000/-	రు. 6,400/-

పని ప్రారంభించాల్సిందిగా ఉత్తర్వులుచేరిన తేదీ నిమ్మట 12 నెలలలోగా పని పూర్తి చేయబడాలి.

ఇతర వివరాలు, టెండర్ ఫారాలు రు. 2 చెల్లించిన మీదట సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - నిర్మాణాల విభాగం) నుండి పొందవచ్చును.

నానక్‌రామ్ భగవాన్‌దాస్ సైన్సు కళాశాల తరపున
జాతీయ రక్షణనిధి సహాయార్థము
"చివరకు మిగిలేది"
దిల్‌షాద్ టాకీస్ - (హైదరాబాదు)
డిశంబరు 9 (ఆదివారం) ఉదయం 9 గంటలకు
రేట్లు: రు. 3/- రు. 2/- రు. 1/-

జంటనగరములలో ఉదయం ఆటలలో ప్రథమ పర్యాయము
నేడు, రేపు ఉ॥ 11-30 గం. ప్రదర్శించబడును.
భాగ్యరేఖ
తా: ఎన్- టి. రామారావు, జమున, రేలంగి, జానకి, సూర్యకాంతం.
ప్రభాత్- హైదరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి
జంటనగరములలోని ప్రేక్షకు అద్భుతముగా పొగడుచున్న చిత్రం



సాగర్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
మరియు లక్ష్మీ- వరంగల్ శశి మహల్- రాయ్‌చూర్

Edited printed and published by N. Nrotham Reddy M A. for the golkonda puablication Ltd at golkonda printing press Hyderabad(A.P)